
# మిసిమి

మాస పత్రిక

ఫిబ్రవరి 1993

వెల రూ. 4/-



# Ten days that shook Bombay

The arson and carnage that wracked Bombay have destroyed more than just its cosmopolitan character. They have ravaged its very soul, report **Clarence Fernandez** and **Naresh Fernandes**

Writing ... on never

India is India not on
because it is a democr
but also, and more
importantly, because it
republic. Without th
republican ideals set ou
the Constitution — th
ideals of secularism, so
equity and cultural
pluralism — our
democracy would hav
degenerated into a
majoritarian tyranny
long time ago

which has subtl... ...ance in favour of th... community tak... ...nce of leaflets distribut... ...tain localities calling fo... ...ad against *kafirs*.

The riots have given a leas... life to *Saamna*, which had l... lost much of its punch, wit... Shiv Sena's loss of clout th... defections and rumblings a... Bal Thackeray for his d... rule in the party.

*Maharashtra Times* ga... riots comprehensive cover... refrained from front-pag... torials. It also stopped s... demanding Naik's resig... though it pointed out his fai... rise to the occasion.

The failure of the political... as a whole to even attemp... control the riots was criticis... ironically, by *Mumbai Saka*... which is run by Pawar's family. ... said the two guardian ministers o...

...rted the riot- ...but had little ...cal stories ap- ...of staff shortage ...sibility of several ...large the Marathi ...ys been restrained. ...has been altered by *Saamna* and

...the Janata Dal

...Chhagan Bhuj... and ...had failed Bombay ...Bombay, Javed Khan, ...other ministers who ...along with 11 ...in various areas ...were deputed. The pro-Congress paper said tha... barring leaders like Y. B. Chav... and Vasantrao Patil, other po... ticians hailing from rural ar... had no love for Bombay.

While most papers took a ... lar stand in their editorial... reporting of riots sometim... vealed a bias. A report in ... *Sakaal*, for instance, ref... the Muslim-dominated ... of Behrampada and ... "mini-Pakistans".

Most papers repo... in some detail... analyti...

# మిసిమి

*"All that we are is the product of what we have thought,"*
*is "We are what we think."* – **Dammapada.**


సంపుటి 4 | ఫిబ్రవరి 1993 | సంచిక 7

సంపాదకుడు: రవీంద్రనాథ్ ఆలపాటి


## విషయసూచిక


హిత్యము: వ్యక్తి వికాసము – ఆర్.ఎస్. సుదర్శనం

ర్లవారి సీత – శ్రీమతి చంద్ర

న్యాశుల్కం – పాత్ర పరిశీలన – శ్రీపాద కామేశ్వరరావు

ళాపూర్ణోదయము – డా. జి.వి. కృష్ణారావు

స్త్ర–కళా దర్శనం – ఎస్.వి. బ్రహ్మం

హుల్ సాంకృత్యాయన్ – డా॥ సంజీవదేవ్

ేమించడం ఒక కళ – అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి



ప్రతి రూ. 4/- వార్షిక చందా రూ.50/-


ముఖచిత్రం

The ROKEBY VENUS is one of the most
famous nudes in art and remarkably
sensuous painting of 16th Century.

'మిసిమి' లో ప్రచురించే వ్యాసాలతో సంపాదకులు ఏకీభవించారనుకో నవసరం లేదు.

# 'Army no answer' to Bomb

Citing excerpts from the work, which he helped Dr Munshi to compile in 1960-61, Mr Ramakrishnan quoted an observation that in the period of thirties, Bombay was every year torn by Hindu-Muslim riots involving heavy casualties and disruption of normal life.

At the first outbreak of violence, Dr Munshi, by his own account, "cut the red tape" to proceed to the Police Commissioner's office accompanied by the Chief Presidency Magistrate and ordered the arrest of all suspicious looking persons in the affected areas.

At midnight, Dr Munshi got the Inspector-General of Prisons out of his bed in Pune to issue directives to open riot jails. The record was straightened out later by issuing orders validating the action, Dr Munshi has noted.

The situation was peaceful when he took the rounds a few hours later, but next morning people woke up to learn about a fresh bout of riots during the previous night that had taken a heavy toll of life leaving scores of injured crowding hospitals.

Police then took 2,000 people into custody and riot squads were put in charge of the situation. A notification banning gatherings or carrying of lethal weapons was posted on the city's walls which was in itself a "sensational event in the annals of Bombay", Dr Munshi has recapitulated.

The credits for handling the situation with such rapidity belonged to the "extraordinary efficiency of Bombay police once decisive orders were given, Dr Munshi has recorded.

"The vigorous action which I took as Home Minister at that time convinced me that Hindu-Muslim riots were a law and order problem," he has recalled.

Dr Munshi has further observed in his book that "if at the first symptom of a local affray, the police come down heavily and impartially at anti-social groups of both communities, a riot could be smothered at the very moment of its birth."

In the light of this experience, Dr Munshi has recounted that a revised riot scheme was brought into operation with the result that riots became less and less frequent in Bombay.

Says Mr Ramakrishnan, Dr Munshi's dynamic efforts were commendable even conceding that Bombay in 1937 had a relatively meagre population of 1.5 million.

Dr Munshi has made special note in his book that blanket instructions issued by him to the media not to publicize identities of victims, was challenged by human rights and political activists before the then Chief Justice of Bombay, Mr Justice Beaumont.

Dr Munshi recalls that he made an effective submission to the Chief Justice that as Home Minister, his foremost duty was to establish law and order as only then rule of law could be ensured to safeguard other democratic norms.

As a member on a peace committee of eminent citizens inter alia conprising Mr J. R. D. Tata and Mr Nani Palkhivala, Mr Ramakrishnan said he had in recent days had a meeting in Bombay with Field Marshal Sam Maneckshaw who was instrumental in quelling the traumatic 1947 Calcutta riots.

"I believe Mr Maneckshaw was then a Brigadier at Calcutta when he was asked to take charge of the situation to restore peace within [illegible]
the express request of
Patel, independent Indi
Home Minister and 'Iro
of the country who app
General Roy Butcher, t
Commander-in-Chief, I
Command, in this regar

By his own acco
friends in Bombay wh
Field Marshal recently
Defence Minister, Mr
Pawar) apparently to
more effective role
Army in containing dis
ces, he was asked by
Patel in the presence of
regarding the price of r
peace at Calcutta.

As hundreds of peop
dying daily at Calcutt
Marshal Maneckshaw h
sought permission to t
lives. Giving his nod,
Patel apparently took t
that when people wer
butchered by mobs
could be no bar in tak
lives to stop massacres

Sardar Patel also
him that no charges of
would be levelled aga
Army and instructed hi
sure complete imp
Field Marshal Man
then requisitioned sev
Army columns from
Ranchi and other place
over and within 24 l
their deployment, the
was normalized, sur
with loss of few lives.

A fortnight later, sum
Field Marshal Maneck
Delhi, Sardar Patel is
stood to have chided
good humour, "You a
200 lives, but took onl
two lives."

Replying to a query,
Marshal hinted at lac
tion, saying "they all c
but hastened to add
wanted to "remain a
the limelight".

# సాహిత్యము: వ్యక్తి వికాసము

- ఆర్.ఎస్. సుదర్శనం

మానవుని వికాసాన్ని గూర్చి రెండు విధాలుగా పరామర్శించడానికి వీలున్నది. సామూహికంగా, చారిత్రకంగా 2) వైయక్తికంగా, అనుభూతిపరంగా.

భౌతిక శాస్త్రవేత్తలే (Physicists) రెండు యధార్థాలున్నాయంటూ గుర్తించారు. జె. ఆర్ట్ ఆపెన్ హేమర్ (J.R. Oppenhemer) వాటిని "The way of time and history, nd the way of eternity and timelessness" (జె.ఆర్. ఆపెర్ హేమర్ వాటిని ''కాలానికీ త్రకూ సంబంధించినది; నిరంతరమూ కాలాతీతమూ'' అని పేర్కొన్నాడు.) హీసెన్ (Heisenberg) వాటిని "The objective world, pursuing its regular course space and time; and a subject mystically experiencing the unity of the world no longer confronted by any objective world" ఈ రెండు విధాలైన జ్ఞానం ఒకదాన్ని రొకటి ప్రతిఘటించి, పరాస్తం చేసే ప్రశ్నలేదు. దేని సందర్భం, ఔచిత్యం, ప్రయోజనం దిదే, రెండూ మానవుని మనుగడకు, అవగాహనకు అవసరమేనని అంటాడు ఆపెన్ మర్.

నాగరికత (Civilisation) జాతి సంస్కృతి (National culture and tradition), వ్యక్తి స్కారము (inividual's culture) మూడూ వేర్వేరు విషయాలుగా గుర్తించడం అవసరం. గుర్తిస్తే కాని వాటి పరస్పర సంబంధం అవగాహనకు రాదు.

సైన్సు, టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో మారిన పరిసరాలు, జీవన విధానం, నాగరిక వచ్చిన పరిణామం, అంతా మానవ వికాసంగా, ప్రగతిగా భావించడం పరిపాటి పోయింది. నిజానికి యిది అభ్యుదయమా? కాదా? అనే ప్రశ్న మిగిలేవుంది.

వాల ఏళ్ల క్రితమే ఆల్డస్ హక్స్లీ ఈ ప్రగతిని గూర్చి యిలా వ్రాశాడు. "The real ble with the present social and industrial system is not that it makes some ple very much richer than others, but that it makes life fundamentally wable for all. Now that not only work, but also leisure has been completely hanised; now that, with every fresh elaboration of the social organisation, individual finds himself yet further, degraded from manhood towards the e embodiment of a social function; now that ready-made, creation-saving sements are spreading an ever intenser boredom through ever wider res, - existence has become pointless and intolerable. To this realisation reaction of those whose intelligence is unaccompanied by some talent, some r urge towards creation, is an intense hatred, a longing to destory. The is not far off when the whole population will consciously relaise this... The lution that will then break out will not be communistic - there will be no

need for such a revolution - for nobody will believe in the betterment of huma or in anything else whatever. It will be a nihilist revolution. Destruction destruction's sake. Hate, universal hate, and an aimless and therefore compl and thorough smashing up of everything. And the levelling up of incom accelerating the spread of universai mechanisation will merely accelerate coming of this great orgy of universal nihilism. The richer, the more mater civilised we become, the more speedly it will arrive. (Revolutions: Eassy Aldous Huxley.) (''నేటి సామాజిక-పారిశ్రామిక వ్యవస్థల వల్ల ఏర్పడే అసలు సమస్య వుంది. కొందరు తతిమ్మా వారి కంటె మితిమీరి ధనవంతులై విర్రవీగడం కాదు; జీవిత విధానమే ప్రస్తుతం జీవించేందుకు పనికిరాని దుర్భర స్థితికి చేరుకోవడం, కారణం ఈనాడు మనం చేసే పని మాత్రమే కాదు. యాంత్రికం అయిపోవడం, తీరికను గడిపే విధానం కూడా పూర్తిగా యాంత్రికం అయిపోవడం. సామాజిక వ్యవస్థ ప్రభావం విస్తృత మౌతూ వచ్చే కొద్దీ, వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని కోల్పోయి, మానవతా దిగజార్చుకుని కేవలం ఒక సామాజిక ప్రక్రియగా రూపొందుతున్నాడు. వ్యక్తి తన అస సొంత సృజనశక్తితో కల్పించుకునే వినోదాలూ క్రీడలకూ బదులు యాంత్రికంగా, సామ కంగా సిద్ధమైన, మనిషిని లోబరచుకునే వినోదాలు అలవాటు కావడంతో, మనిషిలో మరింత నిరుత్సాహాన్నీ, శూన్యాన్నీ విస్తరింపజేస్తాయి. బ్రతుకే అర్థం లేకుండా భరించడానికి వీల్లేకుండానూ అయిపోతోంది. ...ఇటువంటి పరిస్థితిలో ఏదో ఒక ప్ర విశేషంగాని, ఆంతరిక ప్రేరణగాని జీవితానురక్తి కలిగించే అవకాశం లేని మనుష తెలివితేటలు పుష్కలంగా గల వ్యక్తులు ఎలా స్పందిస్తారంటే - వారిలో విధ్వంసక ప్ర విద్వేషం ప్రబలంగా పుట్టుకొస్తాయి. కనిపించిన దాన్నల్లా నాశనం చెయ్యాలనే ప్ర రేకెత్తుతుంది. జనసామాన్యం అంతా కూడా ఈ స్థితికి చేరుకోవడానికి ఎంతో కాలం ప అప్పుడు సంభవించే విప్లవం కమ్యూనిస్ట్ విప్లవంగా వుండదు. అటువంటి దానికి అవసరమే వుండదు. కారణం మానవాభ్యుదయంలోగాని, మరిదేంట్లోగాని ఎవరికీ నమ వుండకపోవడమే. అన్నింటి మీదా అర్థం లేని అవ్యాజమైన ద్వేషం రావడంతో సర ధ్వంసం చెయ్యడమే దాని లక్ష్యం. సమాజంలో క్రింది వర్గం ఒక్కొక్క దాని ఆర్థిక స్థ పెరిగే కొద్దీ సర్వత్రా జీవితంలో యాంత్రికత కూడా విస్తరించి పై జెప్పిన అర్థంలేని విన్యాసాన్ని త్వరితం చేస్తుంది. వస్తు సంపద ఎంతగా పెరిగి వస్తు నిష్ఠమైన నాగరికత మనల్ని చుట్టుకుంటే, అంత త్వరగా ఈ పర్యవసానం చేరువవుతుంది.'')

మార్క్స్ ఆశించిన మానవవికాసం దృష్ట్యా, సైన్సూ, టెక్నాలజీ అభివృద్ధి చెంద మనిషి నిత్యావసరాలకు చేసే ప్రకృతిదాస్యం తొలగిపోయి, ఎక్కువ తీరిక లభించడ మనిషి సృజనాత్మకతకు అవకాశం లభించి, కమ్యూనిస్ట్ విప్లవం ఏర్పరచిన సామాజిక వ్య - స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వంతో బాటు ఆనందోత్సాహాలు విలసిల్లుతా ఆకాంక్ష. కేపిటలిస్ట్ విధానంలో మనిషి యంత్రానికి బానిసకావడం, శ్రామికవర్గం త్వంలో మ్రగ్గడం ఆయన గుర్తించాడుగాని, తీరిక లభించిన ఏ వర్గమైనా, ఆ తీరికను సృజనాత్మకంగా కాక, యాంత్రికంగా, కొత్తదైన ఇంద్రియ, మానసిక లౌల్యానికి విని స్తుందనీ, తద్వారా జనించే మానసిక ప్రవృత్తి విధ్వంసంవైపూ విద్వేషంవైపు మళ్ళుతు మార్క్స్ ఊహించలేదు. ఈనాడు మనం చూస్తున్న సినిమాలూ, చదువుతున్న హింసా

విద్వేషాత్మక సాహిత్యం హక్స్లీ ఊహించిన పరిణామాన్ని నిర్ధారిస్తున్నాయి. సామాజిక జీవితంలో, రాజకీయాల పేరిట ప్రబలుతున్న టెర్రరిస్ట్ చర్యలు, బంద్‌లు, ఆందోళనలూ ఆపరిణామాన్నే సూచిస్తున్నాయి. మందులూ, మాదకద్రవ్యాలూ వ్యక్తుల జీవితాల్ని నాశనం చేస్తున్నాయి.

మానవ వికాసం సైన్సూ-టెక్నాలజీ మీదగాని, కమ్యూనిస్ట్ మేనిఫెస్టోవంటి రాజకీయ ప్రణాళికల మీదగాని ఆధారపడి, ఒక క్రమ పరిణామంగా వ్యక్తి వికాసానికి, అభ్యుదయానికి దారితీస్తుందన్న భ్రమలు తొలగిపోతున్న చారిత్రక సందర్భంగా ఈనాటి పరిస్థితిని మనం గుర్తించాలి.

వ్యక్తి సంస్కారం అంటే వ్యక్తి ప్రవర్తన, చేతన, యితరులపట్ల జీవితంపట్ల అతని దృక్పథం అభివ్యక్తమయ్యే తీరు, విధానం. ఇది నాగకరితతో, సంస్కృతితో ప్రభావిత మౌతూ, సంఘర్షిస్తూ, సమన్వయిస్తూ ఉంటుంది; "We must Study Society by men, and men by Society" అన్నాడు రూసో. అంటూనే మరోమాట కూడా అన్నాడు: "Those who would treat politics and morality apart will never understand anything about either one or the other" (''రాజకీయాల్నీ, ధర్మాన్నీ వేరు వేరుగా చూచేవాళ్లకు ఆ రెండింటిలో ఏ ఒక్కటీ ఎప్పటికీ అవగాహనకు రాదు.''). మార్క్సిజమ్ పేరుతో ఏర్పడిన రాజ్య వ్యవస్థలు ఈనాడు కుప్పకూలి పోవడానికి. రూసో చెప్పిందే కారణమని తోస్తుంది. వ్యక్తి సంస్కారం, నైతిక ప్రవర్తన, కేవలం వర్గ చైతన్యం మీదా, వ్యవస్థ మీదా ఆధారపడినవే అనడం సరియైన అవగాహన కాదు! వ్యక్తికీ వ్యవస్థకూ మధ్యగల సంబంధాన్నీ, సంఘర్షణనీ గుర్తించి గాని వ్యక్తి సంస్కారాన్ని అధ్యయనం చెయ్యడం కుదరదు. సాహిత్యం నిర్వహించవలసిన కార్యం అదే.

మానవునిగా వ్యక్తిగమ్యం, జీవిత లక్ష్యం, అతని ప్రవృత్తుల అభివ్యక్తి - శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రవృత్తుల అభివ్యక్తి. తద్వారా అతను పొందే ఆనందం, పరితృప్తి. ఆ గమ్యంవైపు పయనించడంలో, నాగరికత, సంస్కృతి, సామాజిక వ్యవస్థ - వీటితో వ్యక్తి సంబంధం, సంఘర్షణ అనివార్యం. అదే అతని సంస్కారాన్ని తీర్చిదిద్దుతుంది. అతని జీవితానికి అర్థాన్నిస్తుంది.

శ్రీశ్రీ 'నా కవిత్వం' అనే వ్యాసంలో అంటాడు: ''ఎవరైనా కవి, శాస్త్రజ్ఞుడు, రాజకీయవాది ఎక్కడైనా సౌలభ్యాన్ని సాధించాడంటే దానివెనుక ఎంతోశ్రమ, తపన, అన్వేషణ అణగి ఉంటాయి. ఛందస్సుకీ, వ్యాకరణానికీ, అలంకారాలకీ, అన్నింటికీ అవతల స్వచ్ఛమూ, స్వచ్ఛందమూ, నీరవమూ, నిరూపమూ అయిన కవిత్వ పదార్థం ఒకటి వుంది. ప్రతి కవీ దాన్ని అందుకోవడానికే ప్రయత్నిస్తాడు. ఈ ప్రయత్నానికీ స్వాతంత్ర్యాభిముఖంగా జీవితం చేసే ప్రయాణానికీ భేదమేమీ లేదు... కవిత్వమూ, స్వాతంత్ర్యమూ ఎవ్వరికీ ఎప్పటికీ అందని అందాలే అయినప్పటికీ, వాటిని సాధించాలనే ప్రయత్నంలోనే, ఆ ప్రయత్నంలోని ఆవేగంలోనే, ఆ ఆవేగంలోని ఆ అశాంతి లోనే, అశాంతిలోని ఆనందంలోనే ఉంది జీవితానికి సార్థక్యం'' (235 పేజీ - శ్రీశ్రీ వ్యాసాలు)

వ్యక్తి ప్రయత్నంలో, వ్యక్తి వికాసానికి మూలమైన మొదటి విలువగా గుర్తింపవలసింది స్వాతంత్ర్యం. రూసోనుంచీ, ఫ్రెంచి విప్లవం నాటి నుంచీ నవ్యమానవతా వాదానికి మూలమైన

మూడు భూమికలు - స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సమానత్వం. సామాజిక వాదాన్ని గతి తార్కిక చారిత్రిక భౌతిక వాదంగా రూపొందించిన మార్క్స్ చరిత్రాంతంలో లక్ష్యించిన గమ్యం కూడా ఈ మూడే! స్వధర్మ నిర్ణయాన్నీ వ్యక్తి వైశిష్ట్యాన్నీ ప్రధానం చేసుకున్న అస్తిత్వవాదంలో వ్యక్తికీ స్వేచ్ఛకూ తాదాత్మ్యమే చెప్పబడింది. "What is this Self of mine?" అని ప్రశ్నించిన కర్క్‌గార్డ్ తానే సమాధానం చెప్పాడు! "If I were required to define this, my first answer would be: it'is the most abstract of all things, and yet at the same time it is the most concrete. it is freedom" సామాజికుడైన వ్యక్తికీ నిర్వచనం ఎట్లా వర్తిస్తుంది? రూసో "Man is born free, but is everywhere in chains" అన్న ప్రసిద్ధ వాక్యాన్ని ఎన్నో విధాల తర్కించారు. దానికి సార్త్రే సమాధానం; "Freedom as the definition of a man does not depend upon others, but as there is a commitment, I am obliged to will the liberty of others at the same time as my own. I cannot make liberty my aim unless I make that of others equally my aim." (From **Existentialism and Humanism.)** (''ఈ నేను అంటే ఏమిటి? ''అని ప్రశ్నించిన కర్క్‌గార్డ్ తానే సమాధానం చెప్పాడు: ''దీన్ని నిర్వచించమంటే నామొదటి మాట - అన్నింటిలోకి నిరూపమైనది అని. కాని అనుభవం రీత్యా అన్నింటికంటె విస్పష్టమైనదీ అదే - 'స్వేచ్ఛ' అంటాను''....

సార్త్రే సమాధానం: ''వ్యక్తి అంటే స్వేచ్ఛ అని నిర్వహించినప్పుడు అది ఇతరుల మీద ఆధారపడినది కాదు. కాని తద్వారా ఏర్పడే నిబద్ధత ఎటువంటిదంటే - నేను నా స్వేచ్ఛను సంకల్పించడంతో యితరుల స్వేచ్ఛను కూడా సంకల్పించినట్లవుతున్నది. అలా సంకల్పించ కపోతే స్వేచ్ఛ నా లక్ష్యంగా నెరవేరదు.'')

మనిషిని ప్రకృతిలో భాగంగా, చారిత్రకంగా, సామూహికంగా అవలోకిస్తే 'స్వేచ్ఛ' ఎక్కడా కనిపించదు. మనిషిని వైయక్తికంగా, అనుభూతిపరంగా చూస్తే, 'స్వేచ్ఛ' దాని కోసం తపన, అదే ప్రధానంగా కనిపిస్తుంది. మానవుని సామాజిక చరిత్రే ప్రధానంగానూ, మానవుని వైయక్తిక అనుభూతి, అన్వేషణలే ప్రధానంగానూ వ్రాయబడిన రెండు రకాల సాహిత్యాలూ ఉన్నాయి. మానవ వికాసాన్ని అధ్యయనం చెయ్యడానికి, భవిష్యత్తుని అంచనా వెయ్యడానికి రెండూ అవసరమే. అందుకే శ్రీ శ్రీ కవిత్వం రెండు రకాలు - pure poetry, applied poetry (కేవల కవిత్వం, ఉపయోగ్య కవిత్వం) అని చెబుతూ 'మహా ప్రస్థానం' నుంచీ రెండు రకాలనీ ఉదహరించాడు. ''ఇది సామాన్య మానవుని యుగం.... సామాన్య మానవు డంటే ఎవరు? నువ్వూ, నేనూ, వాడూ, వీడూ. ఒక ప్రత్యేక మానవుడు కూడా. ఈ ప్రత్యేకత్వం చాల అమూల్యమైనది. దీన్ని గుర్తించుకోవడం, పెంపొందించుకోవడం ఇదే జీవితానికి సార్థకత.'' మానవ వికాసం అంటే వ్యక్తి వికాసం, వ్యక్తి వైశిష్ట్యం యొక్క అభివ్యక్తి వ్యక్తి అన్వేషణ అని శ్రీ శ్రీ నిర్ద్వంద్వంగా చెప్పాడు (247 - 248 పేజీలు. శ్రీ శ్రీ వ్యాసాలు). స్వేచ్ఛ తాలూకు అభివ్యక్తి వ్యవస్థతో సంఘర్షణగా భాసించినా, అదిగమ్యం చేరేటప్పటికి, వ్యవస్థ మీద ఆధారపడి వుండదనడానికి శ్రీ శ్రీ చలం గారిని గూర్చి చెప్పిన మాటలు చూడండి - ''యావద్భారత దేశమూ రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న రోజుల్లో, భావస్వాతంత్ర్యం కోసం, మానసిక స్వాతంత్ర్యం కోసం పోరాడినవాడు చలం. రాజకీయ స్వాతంత్ర్యం సాధించి, ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యం కోసం సతమతమవుతున్న

మనం, చలం మహర్షి యిదివరకే సాధించిన మానసిక స్వాతంత్ర్య గమ్యం చేరుకోవడానికి చాలా కాలం పట్టవచ్చు. కాని ఆగమ్యం వైపుగానే మానవ జాతి ప్రయాణం చేస్తోంది.... 'రాజ్యపాలన మొనరింప రాజుకాడు, రాజెయాతడు నిజమనోరాజ్యమునకు' అదీ చలంగారి లోకం'' (285 పేజీ - శ్రీశ్రీ వ్యాసాలు).

స్వేచ్ఛ వైపుగానే మానవజాతి ప్రయాణం చేస్తోంది అన్న విషయం నేటి ప్రపంచ పరిస్థితుల్నీ, అంతర్జాతీయ రాజకీయాల్నీ గమినిస్తున్న వారికి ప్రత్యేకంగా వివరించి చెప్పన క్కర లేదు.

సాహిత్యంలో స్వేచ్ఛకై వ్యక్తి అన్వేషణను, సంఘర్షణను, తపననూ ఒక ప్రత్యేక లక్షణంగా గుర్తించి పరిశీలించవలసిన తరుణం ఆసన్నమైంది. మానవతావాదం గ్రీకు నాటకాల్లో దేవతల్నీ విధినీ ధిక్కరించి పోరాడిన వ్యక్తుల నుంచీ ప్రారంభమై, గ్రీకు సాహిత్యాన్ని పునశ్చరణ చెయ్యడంతో మధ్య యుగాల అంధకారం చీల్చుకుని ఉదయించిన రినైజాన్స్ చైతన్యంతో పునరుద్ధరింపబడి, షేక్స్పియర్ నాటకాల్లో గొప్ప వెలుగు వెలిగినప్పటికీ, మతమూ, అభిజాత్యము దాన్ని ఆవరించే ఉండినవి. రూసో 'Social Contract' గ్రంథమే కాకుండా, New Helois అన్న నవల స్త్రీ పురుష సంబంధాల్లోనూ, Emitius అన్న నవల వ్యక్తి విద్యాభ్యాస శిక్షణలూ వ్యక్తి సంస్కారం విషయాల్లోనూ గొప్ప భావ విప్లవం తీసుకురావ డంతో ఆధునికయుగం, నవ్యమానవతా వాదయుగంగా రెండు వందల ఏళ్లక్రితం (1789) ప్రారంభమైంది.

తెలుగు సాహిత్యంలో కాల్పనిక వాదాన్ని గూర్చిన అవగాహన చాల సంకుచితమై, కవిత్వం విషయంలో దాన్ని 'భావకవిత్వం'గా ముద్రవేసి, తర్వాత వచ్చిన కవిత్వాన్ని అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వంగా వేరుచేసి, భావకవిత్వాన్ని పనికిరాని పలాయన వాద కవిత్వంగా త్రోసి పుచ్చారు. రినైజాన్స్ ఉద్యమంలో షేక్స్పియర్ దాకా సాగిన కాల్పనికత (Romanticism) ఒక ధోరణి, రూసో నుంచీ మానవతా ఉద్యమంగా సాగిన కాల్పనికత మరొక ధోరణి. ఈ విభేదాన్ని గుర్తించక పోవడం దురదృష్టం. కాల్పనికత అంటే ప్రేమజ్వరం, ప్రకృతి ఆరాధన, జాతీయతాభావం వగైరా వస్తు సామగ్రిగా విభజించి, కాల్పనికతను పేర్కొన్నప్పు డల్లా వర్డ్సువర్త్, షెల్లీ, కీట్స్, బైరన్ కవులను ఒకే రకం కవులుగా పేర్కొనడం పరిపాటి అయింది. రాయప్రోలు, అబ్బూరి, విశ్వనాథ, నాయని కవులూ, వెంకట పార్వతీశ్వరులూ, చిలకమర్తి వంటి నవలా రచయితలూ అభివ్యక్తం చేసిన కాల్పనికతలో షేక్స్పియర్ నాటకాలూ అందలి నాయికా నాయకుల పాత్ర చిత్రణా, స్కాట్ నవలలూ - వీటి ప్రభావం ఎక్కువగా ఉంది. రూసోతో ప్రారంభమైన మానవతా వాదానికి చెందిన కాల్పనికతా పునరుద్ధరణ (Romantic Revival) వర్డ్సువర్త్, షెల్లీ, బైరన్ కవుల్లో అభివ్యక్తమై ప్రధానంగా గురజాడ, నండూరి సుబ్బారావు, శ్రీశ్రీ, తిలక్ కవుల మీదా, చలం, గోపీచంద్, బుచ్చిబాబువంటి నవలా రచయితల మీద తన ప్రభావాన్ని చూపింది. ఇటువంటి అవగాహన కలగకుండా తెలుగు పాఠకులూ, విమర్శకులూ తప్పుదారి పట్టడానికి బ్రిటిషు పాలకులు కొంతవరకు కారణం. వర్డ్సువర్త్ ప్రకృతి సాన్నిధ్యంలో బ్రతికే గ్రామీణ, నిరుపేద, నిర్భాగ్య ప్రజల్లోనుంచీ ఎన్నుకుని ఆ వ్యక్తుల్లోని ఉదాత్తతను చిత్రించిన కవి. ఆయన ప్రకృతి శక్తిని ఆరాధించాడు కాని ప్రకృతి సౌందర్యాన్ని కాదు. ఆయన ప్రేమ కవిత్వం వ్రాయలేదు, దేశభక్తి కవిత్వం వ్రాయలేదు! షెల్లీని మాథ్యూఆర్నాల్డ్ అనే విమర్శకుడు - he is an ineffectual

angel, fluttering his luminous wings in the void అంటూ, ఊహా లోకాల్లో తేలిపోయే భావకవిగా వర్ణించాడు. నిజానికి షెల్లీ రాజకీయకవి; రూసో విప్లవ భావాలను గ్రీకు పురాణగాథల్లో గుదిగ్రుచ్చి కవిత్వంగా మలిచిన కవి. The revolt of Islam (రాజకీయాలు), Queen Mab (వివాహ వ్యవస్థ), Prometheus Unfound (నిరంకుశాధికార ధిక్కారణ) వంటి రచనలను ఇక్కడ కాలేజీల్లో చదివించలేదు. చదివించినవి Ode to West wind, The cloud, The Skylark వంటి ప్రకృతి కవితలు. షెల్లీ వ్రాసిన 'Song to the Men of England' గేయం, శ్రీశ్రీ 'పొలాలనన్నీ హలాల దున్నీ' అనే గేయాన్ని గుర్తుకు తెస్తుంది.

"Men of England, wherefore plough
For the lords who lay ye low?
Wherefore weave with toil and care
The rich robes your tyrants wear"

అంటూ ప్రారంభమై, ''మీ సమాధులు మీరు త్రవ్వుకుంటున్నారు రా, అంటూ ప్రారంభమై, మీ సమాధులు మీకు మరుభూమి'' అని ముగిస్తాడు. బైరన్ వెనిస్‌ను చూసి ''నీ గొప్ప రోజులు పోయాయి, కాని నీవు సిగ్గుపడవలసినది చాలా వుంది - a palace and a prison on each hand" అంటాడు.

మనం ఈ ఆంగ్ల కవుల ప్రత్యేక వ్యక్తిత్వాల్నీ, వాళ్ల విప్లవ మానవతా ధోరణినీ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సమానత్వం అనే ఆదర్శాల పట్ల వారి పట్టుదలనూ గుర్తించినప్పుడు - గురజాడ గేయాలకూ, శ్రీశ్రీ కవిత్వానికీ వ్యవధి ఏమీ లేదనీ అవి రూసో జాడల్లో ఉద్భవించిన రచనలేనని గుర్తించగలుగుతాము. గురజాడ 'దేశభక్తి గేయం'లో 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అని ఎలుగెత్తి చాటడమే రూసో మానవతా వాద శంఖాన్ని పూరించడం. 'మంచి అన్నది ప్రేమించుమన్నా' అనీ, 'నరుల చమటను తడిసి మూలం ధనంపంటలు పండవలెనోయ్' అని శ్రమయొక్క విలువనూ, 'మతం వేరైతేను ఏమోయ్ మనసులొకటై మనుషులుంటే' అని సెక్యులరిజాన్ని ప్రబోధించాడు. తెలుగులో విమర్శ వర్ధ్నువర్తు 'మిస్టిసిజమ్' నీ, కీట్స్ తాత్వికంగా అందుకున్న శిఖరాలనే ఆకళించుకోలేక పోయింది. కృష్ణశాస్త్రి అన్వేషణ - రూసో 'స్వేచ్ఛ'తో ఆరంభమై, నిర్వేదంలో తపించి, 'ఊర్వశి'గా తన స్వధర్మమైన కవితను దర్శించడంలో ముగిసింది అది ఎలా జరిగిందో నేను 'కృష్ణశాస్త్రి నిర్వేదం' అనే వ్యాసంలో నిరూపించాను. శ్రీశ్రీ 'కవితా, ఓ కవితా', తన గొప్ప రచనగా చెప్పుకున్నాడు. కారణం అది ఆయన అనుభూతిగా పొందిన కవితా దర్శనం. చలం, గోపీచంద్, బుచ్చిబాబు గార్ల వైయక్తిక అన్వేషణను గూర్చి నేనిదివరకే విపులంగా వ్యాసాలు వ్రాశాను - ఇలా చూచినప్పుడు తెలుగు సాహిత్యం - వీరేశలింగం, గురజాడ గార్ల నుంచీ నేటి విప్లవ కవులు, అనుభూతి కవుల దాకా రూసో మానవతా వాదం యొక్క అభివ్యక్తే అని చెప్పక తప్పదు.

మధ్యలో మార్క్సిజమ్ తెచ్చిన 'సామాజికస్పృహ' కొంతమంది కవులనూ, రచయితలనూ, వ్యక్తి వికాసాన్ని విస్మరించేట్లు చేసింది. శ్రీశ్రీ రచయితలను గురించి ఒక వ్యాసంలో యిలా అన్నాడు - మూడు రకాల రచయితలున్నారు. ''మొదటిరకం'' పూర్వ సంస్కారమంతటికీ తాము కాపలాదారుల మనుకుంటూరు... మళ్లీ కృతయుగం వస్తుందనీ ఆశతో ప్రస్తుతపు ఇబ్బందులను మరచిపోతారు. ''రెండోరకం వారు'' ఆ కాలానికి ఏ విధానం

అమలులోవుంటే దానికి నివాళులెత్తుతారు. ఇటువంటివారే ఫాసిజాన్నీ, కమ్యూనిజాన్నీ కౌగలించుకోగలరని ఒక ఫ్రెంచి మనిషి చెబుతూ, ఉద్యమంలో ఉన్నామని చూపించడానికి అదేపనిగా కాళ్లూ చేతులూ ఎగరేస్తూ ఉంటారుగానీ, వీరెవ్వరూ ఉన్నచోటునుంచీ కదలడం మాత్రం కనబడదంటాడు. ''ఇక మూడోరకం'' రచయిత 'అన్ని విధానాలనూ ఆకళించుకోవడంవల్ల తనదైన ఒకానొక పద్ధతి అతని కలవడుతుంది. అది ఆయుధంగా ప్రజాయత్తమైన ప్రయోజనాన్ని సాధిస్తారు.' ఈ మూడురకాల్లో తనకు మొదటి వారిమీద జాలి, రెండోరకం వారిపట్ల అసహ్యం, మూడో తెగవారి మీద ఆదరం, గౌరవం.'' శ్రీశ్రీని అనుకరించిన పందలాదిమీద ఆయనకెంత అసహ్యమో అర్థం చేసుకోవచ్చు! రచయితలో వ్యక్తిత్వం, ప్రత్యేకత ఎంతప్రధానమో వేరుగా చెప్పనక్కరేలదు.

కవిలో, కవి సృష్టించిన నాయకునిలో వ్యక్తికి - వ్యవస్థకూగల సంఘర్షణ లుప్తమైనప్పుడు అది వ్యక్తి వికాసానికి పనికివచ్చే సాహిత్యం కానేరదు! షేక్స్పియర్ నాటకాల్లో వ్యక్తి మరణించినా, అతని వ్యక్తిత్వం విజేతగా నిలుస్తుంది! సార్త్రే దీన్ని ఇలా సూత్రీకరించాడు: "Writing and reading are two faces of the historical fact, and the freedom to which the writer invites us is not a pure abstract consciousness of being free... each book proposes a concrete liberation on the basis of a particular alienation. Hence, in each one there is an implicit recourse to institutions, customs, certain forms of oppression and conflict, to the wisdom and the folly of the day, to lashing passions and passing stubbornness... to hopes, to fears, to habits of sensibility, imagination, and even perception, and finally to customs and values which have been handed down, to a whole world which the writer animates and penetrates with his freedom. It is on the basis of this world that the reader must bring about his concrete liberation; it is alienation situation, and history." (''ఒకరు రచన చెయ్యడం మరొకరు దాన్ని చదవడం అనేది చారిత్రక సత్యం యొక్క రెండు ముఖాలు. రచయిత మనల్ని చదువరులుగా పొందమని ఆహ్వానిస్తున్న 'స్వేచ్ఛ' అది ఒక నిరూపచైతన్య స్థితికాదు. ఒక్కొక్క పుస్తకం ఒక నిర్దిష్టమైన విముక్తిని ప్రతిపాదిస్తుంది. ఆ విముక్తి స్వరూపం ఒక ప్రత్యేక బంధనం (వైరస్యం) ఆధారంగా రూపుదిద్దుకుంటుంది. అందువల్ల రచనలో వ్యవస్థలూ, ఆచారాలూ, కొన్నిరకాల పీడనలూ, ఘర్షణలూ, కాలానుగతమైన తెలివీ, మూర్ఖత్వ ఖా, వ్యక్తుల అనురాగ, ఆవేశాలూ, పట్టుదలలూ, వారి ఆశలూ, అపోహలూ, స్పందించే రీతులూ, వారి భావనలూ, అవగాహనలూ, సామాజిక సంప్రదాయాలూ, అనూచానంగా వచ్చిన విలువలూ, అన్నీ చిత్రింపబడి, ఒక ప్రత్యేక ప్రపంచం దృశ్యమానమై, రచయిత 'స్వేచ్ఛ'తో పరివ్యాప్తమై, సజీవంగా ఊపిరి పోసుకుంటుంది. సాహిత్యసృష్టి అయిన ఈ ప్రపంచం ఆధారంగా చదువరి తన స్వేచ్ఛను తాను సాధించాలి. రచనలో మానవతకు చెందిన బంధనమూ, స్థితీ, చరిత్ర నిక్షిప్తమై వుంటాయి'').

ఒక రచనలో వాస్తవికత, కాల్పనికత అంటూ వెదికేకంటె ఆరచన వ్యక్తి ఆత్మవిశ్వాసానికీ, స్వేచ్ఛకూ, వికాసానికీ ఎంతవరకు దోహదం చేస్తున్నది అనే ప్రశ్న సాహిత్యమూల్యానికి మంచి గీటురాయిగా తోస్తుంది. (సశేషం)

*"The only thing we have to fear – the fear itself"*

# నార్లవారి సీత

- శ్రీమతి చంద్ర

## వాల్మీకి సీత

రమణీ లలామ, నవలావణ్య సీమ, ధరాపుత్రి, సుమగాత్రి. విరజాజి పువ్వుల బంతి అరచేత మోయలేని సుకుమారి. శివుని విల్లు మోసిన జాణ. తండ్రి మాటకై అడవుల కేగిన పతిదేవుని కోరి అనుసరించి, కష్టనష్టాలలో పతిసాన్నిధ్యము వీడని పతివ్రత. తన బంగారు జింక మోజు వలన నెత్తిన విరుచుకు పడిన కష్టకాలాన్ని చలించక స్వీకరించిన సహనమూర్తి. అశోకవనిలో మూర్తీభవించిన శోకదేవత. పతి వియోగభారంలో కుంగివున్నా, దృఢచిత్తయై తృణము కన్నా రావణుడే హీనమని ఛీత్కరించిన సాధ్వీశిరోమణి. అగ్ని పునీత. మహారాజ్ఞి కొంగు నిండా చారెడు ముత్యాలు పోసి, తూగుటుయ్యాలకొని, సిరిపొన్న చెట్టు కేసి, చిన్నారి పుత్రుల శయనింప చేసి, లాలించిన మాతృమూర్తి.

ఈమె మరెవరో కాదు జగమెరిగిన సీత. మనమెరిగిన సీత.

కానీ నార్లవారి సీత మనమెరిగిన సీతకు భిన్నమైన సీత. వాల్మీకి దృష్టిలోని సీత. హాస్యప్రియత సంభాషణాచతురత, బుద్ధికుశలత, ధర్మాభిరతి, ఆత్మాభిమానము మూర్తీభవించిన సీత.

నార్లవారు విపులంగా విశదీకరించిన వారి "సీతజోస్యం" లోని సమగ్ర పీఠికలో జనప్రియమైన రామాయణ గాథను ఓ కొత్తకోణం నుంచి పరిశీలించి, పరశోధించి సమీక్షించిన తీరు వారి విప్లవాత్మక ప్రయోగ ఫలితము. నార్లవారి సీత రూపకల్పనకు ముందు పూర్వపు సీత కొరకు చేసిన అన్వేషణ ఋగ్వేదపు సీత వద్ద ముగిసింది. ఈ విషయాన్ని గూర్చిన పూర్వపు ఆలోచనలను, సిద్ధాంతాలను, వాదోపవాదాలను నార్లవారు తమ పీఠికలో విపులంగా చర్చించారు.

ఋగ్వేదంలో సీత ఒక వ్యక్తి కాదు. నాగేటి చాలుకు వేదఋషులు చేసిన రూపకల్పన మాత్రమే. రమేష్ చంద్రదత్ అన్నట్లు, ఒక దేవతామూర్తిగా నాగేటి చాలుని సంభావించ కొని, తక్కిన వ్యవసాయాధి దేవతలైన, ఇంద్రుడు, పర్జన్యుడు, అశ్వినులు, మరుత్తులు ఉద్దాలకాశ్యపుడు, స్వాతికారి, అనుమతి, లవలె సీతను సైతం వేదకాలంలో ఆరాధించారు

తైత్తిరీయ బ్రాహ్మణం లోని ఓ గాథలో చంద్రుని పట్ల సీత ప్రేమప్రసక్తి వున్నది. రాముని 'రామచంద్రుడు' గా పేర్కొనడం బహుశా అందువలననే అయివుండ వచ్చును. హరి యొక్క నానార్థాలలో ఒకటి చంద్రుడు కాగా, చంద్రుని యొక్క నానార్థలలో ఒకటి ఓషధీశుడు చంద్రుడు ఓషధులకు ఈశుడైనందున వ్యవసాయిక దేవత, సీత, అతనిని ప్రేమించడం సహజమని వేబర్ భావించాడు.

పారస్కర గృహ్య సూత్రం-పొలం పైరుపై వుండగా-"సీత యజ్ఞం" చేయాలని ఆదేశి న్నది. జైన మతగ్రంథాలలో 'సీత జన్మం' ప్రసక్తి వున్నట్లు కనపడుచున్నది.

విల్ డ్యూరాంట్ వ్యవసాయ గాథలే మారి, పెరిగి పెరిగి రామాయణంగా రూపొందా యని భావించాడు. వేదయుగం నాటి జానపద వాఙ్మయం రామాయణ భారతాల రూపంలో కావ్యగౌరవాన్ని సంపాదించుకొన్నదని మాక్స్‌ముల్లర్ తలచాడు.

ప్రజా సామాన్యంలో ప్రచారంలో గల జానపదగాథలను జాతక కథల పేరుతో బుద్ధునికి అంటగట్టిన బౌద్ధరచయితల పద్ధతిలో, ఆనాటి జానపద గాథలలోనే కొన్నింటిని వాల్మీకి తన రామాయణం కోసం ఎన్నుకొని, కవి కాబట్టి ఆ గాథలకు వీలైనంత మెరుగులు దిద్దివుండ వచ్చుననేది నార్ల వారి అభిప్రాయం. బహుళ ప్రచారంలో కల బౌద్ధ జాతక కథలలోని 'దశరథ జాతకాని'కి రామాయణ గాథకు సామ్యం ఎక్కువగా కనబడుతుంది.

అంతేకాక ఆర్థిక వ్యవస్థ ప్రాతిపదికగా, నార్లవారి దృష్టిలో రామరావణ యుద్ధమనేది జరిగి వుంటే, అది రెండు విభిన్న జాతుల మధ్య సంఘర్షణ అనడం కంటే, ఆహారవుత్పత్తి వ్యవస్థకు, ఆహారసేకరణ వ్యవస్థకు మధ్య చెలరేగిన సంఘర్షణ అనడమే ఎక్కువ సమంజసము.

ఆహార వుత్పత్తి వ్యవస్థ వ్యవసాయ ప్రధాన వ్యవస్థ కనుక, వ్యవసాయానికి చదును భూమి అవసరం కనుక, అడవులను ధ్వంసం చేయడం వారి ప్రథమ కర్తవ్యం. దానికై వారు అగ్నిని ఆశ్రయించారు. అగ్నిపునీతముకాని ప్రదేశాలలో ఆర్యుడు వుండరాదని నిర్ధారించారు. దానికై వుద్దేశించినవే హోమగుండాలు. ఉత్తరం నుండి దక్షిణానికి వ్యవసాయాభివృద్ధి జరిగే దశలో, పెద్దపెట్టున అడవులను భస్మీపటలం చేస్తూ వచ్చారు.

ఆహార సేకరణ వ్యవస్థకు అడవులే ఆయువు పట్టు. తేనె, పళ్లు, దుంపలు, పక్షులు, జంతువులు వారికి విరివిగా లభించేది అక్కడే. వ్యవసాయంలోని అనుకూలత వారికింకా తెలియదు. ఏ కొంతో తెలిసినా వారు తమ జీవన విధానంలోకి ఆహ్వానించ లేదు. వ్యవసాయ నిమిత్తమై ఏకబిగిన జరుగుతోన్న దారుణ మారణ హోమాన్ని వారు తమ శాయశక్తులా ఎదిరించారు. ఈ ఘర్షణలో ఆర్థిక విధానాలలోనే కాక, ఆయుధ సంపత్తిలోనూ, యుద్ధమెళుకు వల లోనూ తమ కంటే ఆధునికులైన ఆర్యులకు తల ఒగ్గారు.

మొదటి వర్గానికి చెంది, దక్షిణానికి వేగంగా చొచ్చుకు వస్తున్న ఆర్య ఋషులకు సాయుధ సహకారాన్ని అందించడానికి రాముడు అంగీకరించడంతో, ఉత్తరం నుండి దక్షిణానికి వ్యవసాయాభివృద్ధిలో రాముని పాత్ర ఎంతోకొంత ఖచ్చితంగా వుందని చెప్పవచ్చును. నార్ల వారి మాటలలోనే, దండకారణ్య ప్రాంతానికి వ్యవసాయ విస్తరణలో రామునికి కొంత సంబంధం కలదు: కనుక రాముని భార్య పేరు సీత కనుక, వేదకాలపు సీత మారి మారి, రామాయణం సీతగా పరిణమించినట్టు చెప్పడానికి వీలు కలిగింది.

వ్యవసాయ విస్తరణతో పాటు, అప్పటికే నారీశిరోమణి చేయబడ్డ వ్యవసాయిక దేవత కథలు కూడా చిలువలు పలువలుగా ఉత్తరం నుండి దక్షిణం చేరివుండ వచ్చునని, అంతటి నారీశిరోమణిని ఒక మహాపురుషుని పుత్రికను చేయాలి కనుక, ఆమె పితృత్వాన్ని ఉపనిషత్తుల కాలంలో రాజర్షిగా పేరుపొందిన జనకునికి అంటగట్టి వుంటారు. అలాగే ఋగ్వేదాన్ని, దానిలోని నాగేటి చాలు ప్రసక్తిని పూర్తిగా తోసివేయలేక, నాగేటి చాలులో జనకునికి దొరికిన శిశువుగా సీతను అభివర్ణించడంతో సీత జానకి అయిందని నార్ల వారి భావన.

## సీత జోస్యం

నార్లవారి సీత హాస్య చతురత, వాక్పటిమ, బుద్ధికుశలత, ఆత్మాభిమానం వాల్మీకి నుండి గ్రహించినవి. నార్లవారు పీఠికలో ఈ విషయాలు విపులంగా చర్చించారు. రాముని విశేషించి మరిదియైన లక్ష్మణునితో, సీత పరాచికాలాడేదని వాల్మీకిరామాయణ బద్ధ వివరించారు.

''సీత జోస్యం'' ప్రథమాంకం ఆద్యంతమూ సీత చెణుకులు హాస్యభరితమైనవే ఆలోచింప చేసేవి కూడా.

ఇనవంశోత్తముల వృత్తాంతాలలో పిట్టకథలు, కట్టుకథలే కాక వందిమాగధులు చిలువ పలువలతో చిక్కగా అల్లిన గట్టి కథలున్నాయని నార్లవారి సీత విసిరిన చెణుకు, లక్ష్మణునికే కాదు ఇనవంశాభిమానులందరికీ చురక.

లక్ష్మణుడు ఋషులలో కొందరి ముఖాలు బ్రహ్మవర్చస్సుతో వెలిగిపోతుంటాయని దృష్టికి తీసుకురాగా, ''ఔనౌను! వారి పొగడ్తలు వింటూ మీ అన్నదమ్ములిద్దరి ముఖ మరింతగా వెలిగిపోతూ వుంటాయి! అన్నగారు అఖిలేశ్వరులని వారు కీర్తిస్తూ వుం తమ్ముడిగారి ముఖంలో కోటిసూర్యులు ఒక్కసారిగా వుదయిస్తారు'', అంటూ వ్యంగ్యబాణం విసురుతుంది.

స్తోత్ర పాఠాలను స్తోత్రపాఠాలుగానే పరిగణించాలి గానీ పరమ సత్యాలన్న పిచ్చిభ్రమ పోరాదని నార్ల వారి సీత అభిప్రాయం.

రాముని పరోక్షంలో తనను కలిసిన ఋషిద్వయం పరస్పర పొగడ్తల తరువాత, గురువులు త్రికాలజ్ఞులు, శిష్యులు ద్వికాలజ్ఞులు ''అయినా, చూచి చూచి ప్రభువుల దర్శనార్థం వారు లేనప్పుడు వేంచేశారే--!'' అంటూ చురక అంటిస్తుంది.

నార్లవారి సీత వాక్చతురత, వాదనాప్రియత్వము మనసును ఇట్టే ఆకర్షిస్తాయి. విశేషాలకు తోడుగా భాసిల్లే ఆమె బుద్ధిసూక్ష్మత సువర్ణానికి సువాసన అబ్బిన పరిమళిస్తుంది.

వాలఖిల్య మహర్షితో, రాముని పరోక్షములో, సీత వాదన వాస్తవాల అన్వేషణకు మా చూపుతుంది. ఆ ఋషి కోసలదేశ పౌరుడు కానప్పుడు, జనస్థానం కోసలదేశంలో భా కానప్పుడు కోసలదేశపు ప్రస్తుత ప్రభువు రాముడు కానప్పుడు, రాముని సాయుధ సహా కోరడం అర్థం లేనిదని సీత అభిప్రాయం.

ఈ భూమితో పాటు రఘు చక్రవర్తి పుట్టలేదని, ఈ సమస్త మహీమండలంపై కో, రాజులకు సార్వభౌమత్వం లేదని ఋషి స్వయంగా అంగీకరించిన తరువాత, నార్లవారి కోసల ప్రభువులకు లేని సార్వభౌమత్వాన్ని గుర్తించడానికి ముందు జనస్థానంపై ప్రభువుకు వున్న సర్వసత్తాక ప్రతిపత్తిని గుర్తించడం ఆవశ్యమని, అందరికి క్షేమ వాదించినది.

హోమగుండాలను వెలిగించి అడవులను ధ్వంసం చేస్తే పంటలు పండవచ్చును. ఆహారాన్ని సేకరించుకొనే ఆటవికుల బ్రతుకులే ధ్వంసం అవుతాయని స్పష్టం చేస్తు ఆటవికులకు ఆసక్తి లేని ·ంద్యం కోసం వారు తమ జీవన విధానాన్ని మార్చుకొనవల

కని లేదని వాదిస్తుంది. జంతువులను వేటాడినట్లు తోటి మానవులను వేటాడి, వారి నివాస స్థానాలలో తిష్ఠవేయడమే నాగరికత అనుకొంటే, అట్టి నాగరికత పట్ల నిరసన వ్యక్తం చేస్తుంది. తమ దేవతలు, నాగరికత, జీవన విధానమే గొప్పవనే అహంకారానికి స్వస్తి పలికి, అన్యులను గౌరవించ గలగాలని చెబుతుంది. నార్లవారి సీత వాదన ఋషి తలను బొప్పి కట్టించడంలో ఆశ్చర్యం ఏముంది? ఈ వాదోపవాదాల తరువాత రోషమైనా లేనివారే ఋషులా? అన్న సందేహం తలెత్తక పోదు.

రాముని సమక్షంలో ఋషితో జరిగిన రెండవ వాదనలో సీత, అయోధ్యా ప్రభువులు నైతిక సార్వభౌములు అయినట్లయితే, వారి నుండి కోరవలసింది నైతిక సమర్థన మాత్రమేనని, ఆయుధాల ద్వారా సంరక్షణ కాదని స్పష్టం చేస్తుంది.

రాముడు ఆయుధ ధారణ చేయడంతో, అయోధ్యలో రాముడు చేసిన ప్రతిజ్ఞ కేవలం మునివేషధారణకే పరిమితమైనదని, మునివలె జీవించనపుడు, ముని వేషం మాత్రం దేనికని నార్లవారి సీత రాముని నిలదీస్తుంది. అతని ప్రతిజ్ఞ నిలుపుకోవాలంటే ఆయుధ విసర్జన చేయాలని పట్టుబడుతుంది.

ఆయుధానికి రక్తదాహం వుంటుంది. నరబలిని కోరుతుంది. క్షత్రియుని చేతిలో ఆయుధాలు వుండడం అగ్నికి సమీపంలో సమిధలు వుండడమే. కారుణ్యామూర్తులను క్రూరులను, శాంతిప్రియులను యుద్ధోన్మాదులను చేయగలిగేది ఆయుధాలే కనుక వాటిని విసర్జించమని ప్రాధేయ పడుతుంది. పగ లేకుండా పరులను చంపడం మహా పాపమని, ఆ పాపానికి రాముడు ఇప్పుడు ఒడిగట్టాడని నిష్కర్షగా చెబుతుంది. అన్నెం పున్నెం ఎరుగని ఆటవికులకు ప్రాణభిక్ష పెట్టమని పాదాలను అంటి ప్రార్థిస్తుంది.

సీతవాదాన్ని అంగీకరించినా, ఋషులకు ఇచ్చిన మాట జవదాటలేని రాముడు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకొనడానికి అవసరమైతే సీతనైనా విడిచిపెడతానని స్పష్టం చేస్తాడు. అప్పుడు, అభిమానం, దైన్యం, ఆవేశం ముప్పిరిగొన్న సీత ఏనాడో ఓనాడు రాముడు అతని వంశగౌరవానికి బలిగా తనను నట్టడవిలో దిక్కులేని దానిలా విడుస్తాడని జోస్యం చెబుతుంది. సీతజోస్యం ఎంతవరకు నిజమైనదీ మనకు తెలుసు.

## సీత చిరాకు

నార్లవారి సీత ఋషులంటే చిరాకును ప్రదర్శించడం, మాటకు మాట సమాధాన మీయడం, అతిథులనే అభిమానంతో గానీ, పెద్దలనే గౌరవభావంతో గానీ వారి మాట మన్నించక పోవడం సామాన్య పాఠకులకేమి స్వయానా ఆమె పతిదేవునికే నచ్చకపోవడంలో ఆశ్చర్యం లేదు.

సీత యాజ్ఞవల్క్యుని శిష్యుడు జనకుని కుమార్తె. తండ్రి స్వయంగా రాజర్షిగా పేరొందిన వాడు. మహాజ్ఞాని. వాదప్రియత్వము, సంభాషణా చతురత, హాస్యప్రియత తండ్రి నుండే సీత పుణికి పుచ్చుకొన్నదని ఒక ఋషి (వాలఖిల్య మహర్షి) 'సీత జోస్యం' లో స్వయంగా చెప్పాడు. జనక మహారాజు యాజ్ఞవల్క్యునికి పదివేల గోవులను, వాటి ఒక్కొక్క కొమ్ముకు ఒక్కటి చొప్పున ఇరవై వేల పసిడిమాడలు సమర్పించిన వాడు. అట్టి జనకరాజ నందిని ఋషుల పట్ల ప్రవర్తించిన తీరు కేవలం నోటిదురుసుతనమేనా? లేక నార్లవారి సీత తలబిరుసుతనమా?

'సీతజోస్యం' ప్రథమాంకంలో లక్ష్మణుని, ద్వితీయాంకంలో రాముని మాటల వలన ఇంతకు ముందు ఎప్పుడూ సీత మహర్షుల పట్ల చికాకుని ప్రదర్శించ లేదని, పైపెచ్చు అత్యంత గౌరవాభిమానములు కలదని తెలుసుస్తోంది. పైగా, జనస్థానానికి వచ్చిన తరువాత సీతలో కలిగిన ఆకస్మిక మార్పు (ఏవగింపు)కు సోదరులిద్దరూ ఆశ్చర్యం ప్రకటించారు.

నార్లవారు తమ పీఠికలో సీత, నోట నాలుకలేని పతివ్రతాశిరోమణి కాదని, అవసరమైన పుడు నిష్కర్షగానూ, గత్యంతరము లేనపుడు పరుషంగానైనా మాట్లాడేదని తెలియజేసారు.

నార్లవారి సీత స్వతంత్రభావాలు, వాస్తవదృష్టి కలిగినది కనుక ఏ విషయాన్నైనా ఇతరుల దృష్టితో కాక స్వయంగా చూడగలిగినది, విశ్లేషించగలిగినది, వివరించగలిగినది.

లక్ష్మణునితో సీత కార్యార్థులై వచ్చిన ఋషులు వందిమాగధుల కంటే హీనంగా ముఖస్తుతికి దిగడం, మహర్షులను ధూర్తులనుకోవడానికి ఆస్కారమిస్తున్నదని తెలియజేసింది. ఋషుల ఆతిథ్య-స్వీకరణం అంటే ఆటవిక సంహారమని గమనించ గలిగినది. ఈ ఋషులు తమకు పట్టిన పీడ అనీ, శాపం అనీ, భూతాలవలె, పిశాచులవలె పట్టుకొన్నారని, ముని ముచ్చుల కారణంగా తమకు కీడు తప్పదని వారి పట్ల తన భయాన్ని విముఖతను ప్రకటించింది.

సీత రామునితో ఋషుల పట్ల తన అయిష్టతను ప్రకటిస్తూ, జనస్థానానికి వచ్చిన తరువాతనే తాను వారి నిజస్వరూపాన్ని తెలుసుకో గలిగానని తెలియ చేసింది. ఋషులే వారిని దండకారణ్యంలో ప్రవేశపెట్టించారని, వారి స్వార్థం నిమిత్తం తమకు జనస్థానంలో నివాసయోగ్యమైన ప్రదేశం విస్తరింప వచ్చునన్న కుట్ర దాగివున్నదని వాదించింది. రాముడు కూడా ఆమె వాదాన్ని అంగీకరించాడు.

దీనిని బట్టే నార్లవారి సీత జ్ఞానుల పట్ల గౌరవాభిమానములు కలిగినదే. కానీ స్వార్థముని ముచ్చులంటే అయిష్టమని చెప్పవచ్చును. అందుకే నార్లవారి సీత ఋషుల పట్ల తనవి సకారణ భయాలనీ, రామలక్ష్మణులవి పొగడ్తల ఫలితంగా జనించిన అకారణ భ్రమలనీ కుండ బద్దలు కొట్టినట్లు చెప్పగలిగినది. ప్రస్తుతపు అవగాహన, రేపటి ఆలోచన ఆమెలో రేకెత్తించిన భయాందోళనల ప్రతిరూపమే నార్ల వారి సీత నిష్కర్షవాదన. అంతే కానీ నిర్లక్ష్యవైఖరి కాదని ఖచ్చితంగా చెప్పవచ్చును.

## నార్లవారి కథానాయిక

దాదాపు పదిహేను వందల సంవత్సరాల పాటు మన మానసిక వికాసానికి, మన సాంఘిక పురోగతికి రామాయణ, భారతాల ప్రభావం, అష్టాదశ మహాపురాణాల ప్రభావం ఒక తీవ్ర ప్రతిబంధకంగా నిలిచిందని తేల్చి చెప్పిన నార్లవారే, రామాయణ కథానాయికను తమ నాటికలో కథానాయికను చేయడం విచిత్రంగా తోచవచ్చు.

తరతరాల భారతీయ సంస్కృతిస్రవంతిలో అంతర్వాహినిలా ప్రవహిస్తున్న ఈ ప్రభావాన్ని, మన దైనందిన జీవనంలోకి మారుప్రశ్నించక స్వీకరిస్తున్నామన్నది వాస్తవం. రామాయణంలోని పాత్రలు కేవలం పాత్రలుగానే మిగలక దైవత్వం ఆపాదించబడి, మన ధార్మిక ప్రపంచానికి తిరుగు లేని నాయకత్వం పొందారన్నది సత్యం. సీతను దేవిగా మాత్రమేకాక ఆదర్శనారిగా మనం అంగీకరించినపుడు, ఆమె స్వభావాన్ని ప్రవర్తనను మనం అంతోయింతో

కరిస్తున్నా మన్నది నిజం. భారతీయ స్త్రీ ప్రపంచపు ధార్మిక జీవనంపై, నైతిక వర్తనపై, నసిక జగతిపై సీత వేసిన ముద్ర అంత సామాన్యమైనదీ, గమనించదగనిదీ కాదు.

అలాంటప్పుడు, వాస్తవాలను మరుగు పరిచిన ప్రక్షిప్తాలలోనూ, అనువాదాలలోనూ దొర్లిన త్యాల, అసంగతాల మధ్య కూరుకుపోయిన వాల్మీకి సీతను వెలుగులోకి తీసుకు డానికి, అబద్ధపు మేలిముసుగు తొలిగించి సీత నిజస్వరూపాన్ని లోకం ముందుంచడానికి సిన ప్రయత్నంలో, నార్లవారు సీతను తమ కథానాయికగా స్వీకరించడం హర్షించదగిన షయం.

నార్లవారు అన్నట్లుగా, పాతవిషయాలను కొత్త దృష్టితో చూడ్డానికి మనం ప్రయత్నిం లి. పాత విశ్వాసాలను కొత్త పరీక్షలకు పెట్టుకోవాలి. పాతగాథలకు కొత్త వ్యాఖ్యానాలను ప్పుకోవాలి. అప్పుడుగానీ మనలో కొత్త చైతన్యం పెల్లుబకదు; అప్పుడుగానీ కొత్త జస్సుతో, ఓజస్సుతో ఒక జాతిగా మనం ముందుకు సాగలేము.

అందుకే అంతకు ముందెపుడు సీతలో మనం చూడని బుద్ధికుశలతను, వాదనాచతుర ను, హాస్యప్రియత్వాన్ని, ఆత్మాభిమానాన్ని, అమాయక ఆటవికుల ఆర్తనాదాలకు స్పందిం న దయార్ద్ర హృదయాన్ని నార్లవారు చూడగలిగారు. పాతబడ్డ కథల్లోంచి వెలిసిన సీతను లికి తీసి, తరతరాల బూజును తొలగించి, కొత్త రంగులద్ది, వ్యక్తిత్వం నింపి మన ముందుంచ లిగారు.

వాస్తవదృక్పథము, విశ్లేషణ, బుద్ధిసూక్ష్మత, స్వతంత్రభావాలు, దూరదృష్టి ( దివ్య దృష్టి ాదు సుమండీ), మానవత కలబోసిన నార్లవారి సీత నవయుగాల సీత.

నార్లవారి సీతను ఆదర్శనారిగా అంగీకరించడానికి స్త్రీవాదులైనా సందేహించబోరని నా శ్వాసం. ★

---

## 20th Century Great People

1. Sigmund Freud
2. Henry Ford
3. Mahatma Gandhi
4. Vincent Churchill
5. Pablo Picasso
6. Pope Johan XXCIII
7. Franklin 'D' Roosevelt
8. Mother Theresa

# కన్యాశుల్కం - పాత్ర పరిశీలన

- శ్రీపాద కామేశ్వరరావు

## 2. రామప్పంతులు

ఈ నాటకమందు గిరీశం తరువాత ఎక్కువ పని కల్గినవాడు రామప్ప. ఇతనికి అన్ని పాత్రములతోనూ సంబంధముంది. ఇతడు రామచంద్రపురానికి కరణము. వాక్శూరత్వమందాతనితో సమానుడేకాని స్వతః పిరికి; పరశ్రేయస్సహనము పూజ్యము. అందరిని చులకన చేస్తాడు. ఆత్మస్తుతి, పరనింద ఇతనికి ఆజన్మమలవడింది. గిరీశమంటే అసూయ. అమిత భయము. అతని పోషణలో మధురవాణి ఉండి డబ్బుకిబ్బంది పడుతుండగా అప్పులు తీర్చుకోమని రెండు వందల రూపాయిలిచ్చి ఆమె నుంచుకొని రామచంద్రపురము తెచ్చుకొన్నాడు. ''చంకదుడ్డు శరణార్థి'' రకము. డాబుకై అందరిమీద నిందారోపణ చేస్తాడు.

సుబ్బిది ధన జాతకము. ఆమెకు సంతానరేఖ బాగా ఉన్నదని పొగిడి లుబ్ధావధానిని పెళ్ళికి వురికొల్పినాడు. ఇతనికొక సిద్ధాంతి, ఒక పండాయున్నూ స్నేహితులు; వాళ్ళచేత జాతకాలు తన చిత్తము వచ్చినట్టు బనాయించేవాడు. తాను గొప్ప లౌక్యుడని తగని అభిమానము; లౌక్యమంటే మోసమని ఇతని సిద్ధాంతము. తన యెడల ఎవరేనా ఏకవచన ప్రయోగం చేస్తే తన్నుకు చస్తాడు. మధురవాణి పైన అమితానుమానము. తాను ఇంటలేనప్పుడు ఆమె ఎవరెవరితో మాటలాడుతుందో తెలుసుకోవలెనని కాపుపెట్టిందిచాలక కనపడ్డ వారందరినీ అడిగేవాడు. తాను లంచము తినడమేకాక ఇతరులను మేపేవాడు. పిత్రార్జితానికి కరారావుడి చుట్టినాడు. అనగా క్రయము చేసినాడు, కనుక డబ్బుకి ఇబ్బంది పడేవాడు. ఇతని కథ పైన పటారము, లోపల లొటారము అని ఎరిగినది కావున మధురవాణికి తనపైని నిగాలేదు. వీలైనపుడెల్లా వేళకోళము చేస్తూ సిరా, నీళ్ళు ఇతనిపై దిమ్మరించి పరాభవిస్తూండేది. అతనెంత పోరినా అందరితోనూ మాటలాడుతూండేది.

అధికార్లకు లంచమివ్వవలెనని చెప్పి సొమ్ము పుచ్చుకొని ఎగవేసేవాడు. పేచీకోరు కావడముచేత అతనితో విరోధపడ్డవారిమీద పగబట్టి నానావిధాల బాధించేవాడు. పోలీసువాళ్ళను మంచి చేసుకొని అందరినీ బెదిరిస్తూ కార్యసాధనము చేసుకొనేవాడు. లుబ్ధావధానికి తనంటే పక్కా బెదురు. రామప్పకింగ్లీషు రాదుకాని మాటి మాటికి damage దావా పడేస్తానని బెదిరించేవాడు. దావాలంటే ఇతనికి చాలా సరదా. పరమ జారుడు; లుబ్ధావధానికూతురు మీనాక్షిని చెరిపినవాడితడే, కాని మధురవాణిని మరిగి మీనాక్షిని మరచినాడు. మధురవాణి ప్రోత్సాహముచేత తాను లుబ్ధునకు కూర్చిన సుబ్బిపెళ్ళి తప్పించ నిశ్చయించి కరటకశాస్త్రి వద్ద ఇరవై అయిదు రూపాయిలు లంచము పుచ్చుకొని-ఇది పంచకరువు-శుల్కములో ఐదోవంతు తన కిచ్చేటట్టు ఏర్పాటుచేసి లుబ్ధునివద్ద 1200 రూపాయలు శుల్కము నిర్ణయించి మాయసుబ్బిపెళ్ళి స్థిరపరచినాడు. అగ్నిహోత్రుని సంతకము Forge చేసి సుబ్బిని ఇవ్వమని లుబ్ధునిపేర ఉత్తరము వ్రాసినాడు, కాని తత్ఫలము విపరీతమైనది. తనలో లేని లోపము లెంచి సంబంధము తప్పించచూసిన అగ్నిహోత్రుని పై పట్టరాని కోపం వచ్చి

లుబ్ధుడు సుబ్బిని పెళ్ళాడితీరుతానని పట్టుపట్టినాడు. ఇదీలాగుండగా మాయసుబ్బి పెళ్ళి నిర్ణయించబడి ముహూర్తం నిశ్చయమైనది. తన రొట్టె నేతిలో పడ్డదని తలచి పాలెమునే ఊళ్ళోనున్న లౌక్యులనందరినీ పెళ్ళికి పిలిచి మధురవాణిచేత మేళము కట్టించి మహానంద మనుభవించవలెనని ఉబలాటపడి ఊరు విడిచినాడు. ఇంతవరకూ ఇతని ఆట సాగినది.

''ఊరుమింగే అత్తగారికి తన్నుమింగే కోడలన్నట్లు'' కరటక శాస్త్రి రామప్ప ఊళ్లో లేకుండటం చూసి ఏకరాత్రి వివాహము చేయించి రామప్పనంతెగవేసి ఊరు దాటినాడు. అది విని రామప్ప అడలిపోయి మధురవాణి కంటెనయినా చేజిక్కించుకొనవలెనని లుబ్ధునడిగి నాడు. వస్తుతః అతడు కంటె పెట్టుతాననలేదు; ఇదంతా రామప్ప కల్పన. బెదిరిస్తే పిరికి లుబ్ధుడు లొంగుతాడనుకొన్నాడు గాని పరాభవమయింది. అంతతో మానుకోక మీనాక్షి ద్వారా కార్యము సాధించవలెనని ఎంచినాడు. ఈమధ్య ఆమె జోలికేపోలేదు; మనస్ఫూర్తిగా ఆమెచేత యత్నము చేయించవలెననే ఉద్దేశ్యముతో ఆమెను పెళ్ళాడుతానని ప్రమాణము చేసినాడు. ఇందువల్ల ఫలమేమి లేకపోయిందిగాని ప్రతిబంధక మొకటి కలిగింది. వాళ్ళ రహస్య సంభాషణ, వర్తనమున్నూ పొంచియుండి విన్న లుబ్ధుడు లేని ధైర్యము తెచ్చుకొని కర్రతో రామప్ప కాలు విరగగొట్టి మీనాక్షిని ఇంటినుండి తరిమినాడు. రామప్ప తన యింటికి పరుగెత్తినాడేకాని మధురవాణి తలుపు తీయనన్నది. వెనుక తిరిగి చూసేసరికి మీనాక్షి ప్రత్యక్షమయింది. చూడండి రామప్ప గతి: ఇంటిలోపల సానిలంజె కంటె తెస్తేనేకాని విడువదు; బైట సంసారి లంజె పెళ్ళాడితేకాని విడువదు. ''ముందునుయ్యి, వెనుక గొయ్యి'' ఏమి చేయడానికి తోచక పైకి దాటి తప్పించుకున్నాడు. తాను చేసిన మోసము తన కొంపే ముంచింది. ''మితిలేని పాపానికి మృత్యుకల్పమైన దండన''. ఇంతతో తలతుడుచుకుని పూరకుండవలసినది; అభిమానమాగనిచ్చిందికాదు. రామప్ప తెలివితో కూడా రాత్రి తెల్లవా రింది. పంతులు పాపమింకా పండలేదు.

అగ్నిహోత్రుని సరసనచేరగానే లుబ్ధునిపై కసి రగిలి తిరిగి కార్యప్రవాహమున అతని కాలు పెట్టించింది. అగ్నిహోత్రుని ఉసికొల్పి లుబ్ధునిపైకి పంపగా వారిద్దరికి జగడము పెరిగి లుబ్ధునికి కాయశుద్ధి అయింది. తన్ను కొట్టినందుకు తగిన శిక్ష అయింది; అతనిచేత దావా దాఖలు చేయించినాడు; కూహకము చేసి తాను కూనీ కేసు దాఖలు చేసినాడు. వీటితో లుబ్ధునికి, మీనాక్షికి ఉరి శిక్ష అవుతుందని ఊహించినాడు.

అగ్నిహోత్రుని చేతిలో డబ్బులేదు, తాతలనాటి కడియము తాకట్టు పెట్టించి, ఫీజు తక్కువ అని తెనుగుప్లీడరుకి వకాల్తా ఇచ్చి, అతడు మధురవాణి ఇంటి పక్కనుండి రావడముచూసి అనుమానపడి ఇంగ్లీషు వకీలుకి వకాల్త ఇచ్చినాడు. వకీలు, ప్లీడరున్నూ పరస్పర స్పర్థ చేత కేసు పాడుచేసినారు. న్యాయాధిపతి అగ్నిహోత్రునిమీద అడ్డమైన కేకలు వేయడము చూసి తన పరపతి దగ్ధమౌననే భీతిచేత రామప్ప చల్లగా జారినాడు. అగ్నిహోత్రు నికి కేసూ, కడియము రెండూపోయి అవమానానికితోడు అర్థనష్టము ప్రాప్తించింది.

ఇంతటనైనా రామప్ప తన యత్నములకు స్వస్తి చెప్పక లుబ్ధావధాని చిక్కులలోపడ్డాడని ఎరిగి ఇన్స్పెక్టర్ గారికి, కలెక్టరుగారికి లంచాలిచ్చి కూనీకేసు మాపుచేయిస్తానని చెప్పి, లుబ్ధుడు తనవద్ద సొమ్ము లేదంటాడని ఎరిగి, అప్పుఏర్పాటుచేసి నోటు వ్రాయవలసిందని సలహా ఇచ్చినాడు. లుబ్ధుడందుకొప్పుకోనందున కూనీకేసు బలపర్చడానికి కూటసాక్ష్యము కల్పించుకొని Head constableని ప్రోత్సహించి అందుకు బైరాగిమఠము, తాగుబోతుల

అఖాడా మొదలైన చోట్ల తిరిగి తిరిగి విఫల మనోరథుడైనాడు. ఇప్పటికి పాపము పరిపక్వమ యినది. మధురవాణికి తనపైన వెగటుపుట్టినది. ఎంత దుష్టునకైనను ధార్మికులప్రాపు ఉన్నంతకాలము అపాయముండదు. రామప్పకు అట్టి భరవస పోయింది. ఎటుచూసినా బ్రతుకు ఎడారిలాగుంది. గుంటూరుశాస్త్రి భోగట్టా తెలియలేదు. బైరాగి చేసిన అంజనము ఫలవంతము కాలేదు. మాయసుబ్బి చచ్చి దయ్యమయిందని విని దానిని సీసాలో దింపించి నారు కాని లాభం లేకపోయింది. రామప్పకు దేవుడు కాని, దయ్యము కాని, మనుష్యులు కాని సాయము చేయలేదు.

ఇప్పుడొక్కటే ఉపాయముంది. లుబ్ధావధాని పైకి తేబడిన కేసులో సౌజన్యారావు గట్టి పట్టుతో పనిచేస్తున్నారు. అతనిని చూసి అందులో ఏదైనా పని కొంత కల్పించుకొని నాలుగు రూకలు సంపాదించవలెననే బుద్ధి పుట్టింది రామప్పకి. రావుగారు పరమ ధార్మికుడు. అసత్యమునకూ, అతనికీ చుక్కెదురు. ఈ వాజమ్మ అతడందరు వకీళ్ళలాగు అబద్ధ సాక్ష్యము అల్లేవాడు అనుకొని ఎత్తుఎత్తినాడు. తురుపు కలియలేదు; ఆట కుదేలయింది. రావుగారికి రామప్ప నైజము తెలుసు. కావున అతడు ''లుబ్ధావధానిమీద కేసు వట్టిఅన్యా యము, ఒక రవ్వైనా నిజం లేదు. శలవైతే గట్టి Defence సాక్ష్యం'' - అనేసరికి అర్ధచంద్రప్రహా రమయింది-''అవతలికి నడువు''అన్నారు రావుగారు. ''ఏకవచన ప్రయోగమా?'' అనేసరికి ''నడువు'' అని కసరినారు. రామప్ప అట నిల్వలేక తల గోకుకుంటూ తరలి, అగ్నిహోత్రుని వద్ద చేరి గిరీశంపైన abduction కేసు పెట్టించి అది నిలిచేవిధం లేకపోతే తన వూరికి దారితీసినాడు.

''చెరపకురా చెడేవు'' అనే న్యాయము రామప్ప యెడ సార్థకమయింది. ఎప్పుడూ ఏదో రేగిస్తూంటేనే కాని ఇతడికి తోచదు. గిరీశానికి రామప్పకి కొంత సాదృశ్యమున్నా పిరికి తనము, తెలివితక్కువ ఉండడముచేత రామప్ప గిరీశానికి తీసిపోయినాడు. కొందరిని చాలా కాలము వరకు మోసగించవచ్చును; అందరినీ కొద్దికాలము మోసగించవచ్చును; కాని అందరినీ చాలాకాలము మోసగించడము అసంభవము. వంచకునకు ధైర్యమూ, వివేక మున్నూ ఆవశ్యక లక్షణములు. రామప్ప మోసగించడంలో సామ దాన భేదజ్ఞుడే కాని ధైర్యము, బుద్ధి తగినంత లేనందున తన గోతిలో తానే పడతాడు. ఈ నాటక పాత్రలయందు అధముడితడే ఐనా ఇతన్ని చూస్తే జాలిపుట్టేట్లాగు కవి ఈ పాత్రను నిర్మించినాడు. ఇట్టి చాతుర్యము మెచ్చతగినది. హాస్యరస పోషణకు ఈ పాత్రమెంతో ఉపయోగించును. ప్రపంచ మందు ఇట్టి మొండివాళ్ళు అనేకులుండడముచేత కథయందలి యాథార్థ్యమునకు ఈ పాత్రము ప్రయోజనకారి. పురుష ప్రయత్నమే కార్యసాధనకు ముఖ్య సాధన మనిన్నీ, ఒక చోట ఇది విఫలమైతే వేరొకచోట ఇది సఫలముకాక తీరదనిన్నీ ధర్మమార్గమనేది పిరికి వాళ్ళూ, అజ్ఞానులూ కల్పించిన తోవఅనిన్నీ, ధీమంతులు ఇది పెడతోవ అని గణించవలసిన దనీ రామప్పకు రూఢమైన నమ్మకము. ఇతని ఆచరణముబట్టి చూస్తే ఇతనికి దయాదాక్షిణ్య ములు, విశ్వాసమూ, కృతజ్ఞత లేశమైనా ఉన్నట్లు తోచదు. సర్వకాలమూ స్వలాభమే చూసుకొనును కాని పరోపకారము పొరపాటుననైనా చేయడు. ఇతనికి సిగ్గు బిడియములు లేవు. ''కింద పడ్డా మీదివాడనే''అని భావిస్తాడు. ★

# కళాపూర్ణోదయము - కథా సంవిధాన వైచిత్రి

- డా. జి.వి. కృష్ణారావు

కథా శరీరముత్పాద్య వస్తు కార్యం తథా తథా
యథా రసమయి సర్వ మేనై తత్ప్రతిభాసతే.

కావ్యాన్ని ప్రాచీనులు శ్రవ్యమనీ, దృశ్యమనీ రెండు విధాలుగా విభజించారు. కవిత్వాన్ని గూడ అలాగే వర్ణకమనీ, వస్తువనీ విభజించవచ్చును. కాని యీ విభాగం అంత తేలిక కాదు. అయినా వీటిని స్థూలంగా చెప్పుకోవచ్చును. సంఘటనా చిత్రణము వర్ణకము. నిరపేక్షమైన బహు సంఘటనా ప్రబంధం వస్తువు.

వర్ణక కవిత పువ్వైతే, వస్తు కవిత దండ, దండలో పువ్వులుంటవి. రేకు లుంటవి. కాని పువ్వులో దండ ఉండదు. అలాగే వస్తు కవితలో వర్ణక కవిత వుంటుంది. కాని వర్ణక కవితలో వస్తు కవిత ఉండదు.

పువ్వు సహజ సుందరం. దానికి నిర్దిష్ట ప్రయోజనం లేదు. అది అలంకరణకూ ఉపయోగపడవచ్చును; దేవతార్చనకూ ఉపకరించవచ్చును. దండ అలాకాదు. అందంగానూ ఉంటుంది. నిర్దిష్ట ప్రయోజన కలితమూ అవుతుంది. వాస్తవానికి అది మాల్యమో, గర్భకమో, గ్రైవేయకమో, ప్రాలంబమో, వైకక్షికమో అవుతుంది. అలాగే వర్ణక కవిత ప్రీతిని నియతంగా ఇస్తుంది. దీనికి ఋతుసంహారాదులు దృష్టాంతాలు. వస్తుకవిత ప్రీతిని మాత్రమే కాదు, నిర్దిష్ట వ్యుత్పత్తిని గూడా కలిగిస్తుంది. దృష్టాంతం రామాయణాదికం.

ఈ భేదంవల్లనే లోకం కేవల వర్ణక కవితకంటే వస్తు కవితయందు మొగ్గు చూపుతున్నది. పామరులు సైతం రామాదులను పేర్కొంటారు గాని కాళిదాసుని వర్ణనలను గూడ చెప్పుకోరు.

ఈ వస్తువు మూడు విధాలు: 1. ప్రఖ్యాతము 2. ఉత్పాద్యము 3. మిశ్రము. ఉత్పాద్యాన్ని ప్రాచీనులు నిషేధించలేదు. కాని రసపక్షపాతంతోను, ఔచిత్య భంగభీతితోనూ, కవి ప్రతిభా శక్తియందలి శంకతోను, నవ్యత రసపరిగ్రహసాధ్యమన్న నమ్మకతోను ప్రఖ్యాత మిశ్రకథలను ఆదరించారు, అభిమానించారు.

ప్రపంచం ఉత్పాదస్థితి భంగ పూర్వకమైన చక్రికా పరిణామం కాక అతర్కితోపనతమైన విచిత్ర పరిణామం పొందుతున్నప్పుడు, జీవనమూ జీవికలూ మారుతున్నప్పుడు విశేష వ్యుత్పత్తి అవశ్యకం. ఈ వ్యుత్పత్తి విశేషం ఉత్పాద్య వస్తు సాధ్యమేకాని ప్రసిద్ధ వస్తు సాధ్యం కాదు. ఇనుముతో నిర్వర్తించవలసిన కట్టడాన్ని కలపతో నిర్వర్తించ లేము.

కనుక వ్యుత్పత్తిని బట్టి ఉత్పాద్య వస్తువునకు ఎంతో ప్రాముఖ్య మున్నది. ఉత్పాద్య వస్తు ప్రసిద్ధాలు పురాణేతిహాస బృహత్కథలు, కాదంబరి, అభిజ్ఞాన శాకుంతల మట్లు ప్రసిద్ధ వస్తువే కాని అన్యం కాదు. కేవల ప్రబంధ దృష్టితో పరిశీలించినప్పుడు పేర్కొనదగినవి రామాయణ మహాభారత బృహత్కథలు. తరువాత కళాపూర్ణోదయం. మొదటివి మూడూ కవికులోపజీవ్యాలుగా వున్నవి, వుంటున్నవి. ఆ గౌరవానికి నోచుకోనిది కళాపూర్ణోదయమే.

కళాపూర్ణోదయంలో హృద్యాలైన వృత్తాంతాలు అనేకం వున్నవి. కలభాషిణీ వృత్తాంతం, సరస్వతీ చతుర్ముఖుల క్రీడ, సుగాత్రీశాలీనుల కథ, అలఘువ్రతుని చరిత్ర, రంభల కలహం, మణిహార వృత్తాంతం, మృగేంద్ర వాహనాలయ ఘట్టం హృదయావర్జకాలు. అయితే నేమి? శేషుని ఫణామణులు సుందరాలు అనర్ఘాలు కావా? చూచి భక్తిపారవశ్యంతో నమస్కరించవలసి నదేతక్క వాటిని ఆహరించటం సాధ్యమా? ఒకవేళ సౌందర్య వ్యామోహియై సాహసించి ఏకవి అయినా ఆహరిస్తే అనౌచిత్య దష్టాలై ఆ దివ్యమణులు గాజు పూసలై పోతవి.

కలభాషిణీ వృత్తాంతాన్ని కళాపూర్ణోదయం నుంచి వేరుచేసి ఆమె మృతితో కథను ముగిస్తే, కథానాయిక ప్రియుని కోసం ఇల్లు వదలి పారిపోయి భ్రష్టశీలయై దుర్మరణం పొందవలసివస్తుంది.

సరస్వతీ చతుర్ముఖ క్రీడ స్వతోరమ్యమే. దానిని పుణికి పుచ్చుకొని వేరుగా వ్రాస్తే అది దేవతారతి వర్ణనమై నికృష్ట రసాభాసమై పోతుంది. విశేషించి ఆ క్రీడను కథా ప్రపంచ పర్యవసాయితా విరహితంగా చిత్రిస్తే ఎంత సొగసు లోపిస్తుందో సహృదయులే ఊహించుకోవచ్చును. దీనికయినా అంగీకరించి అనౌచిత్యాన్ని పరిహరించి చిత్రిస్తే, అది సాధారణ నాయికా నాయకుల శృంగార క్రీడ కావచ్చునే కాని సరస్వతీ చతుర్ముఖుల క్రీడమాత్రం కాదు. సుగాత్రీ శాలీనుల కథలను ఇల్లరిక మను పేరు పెట్టి వేరొక రచయిత చక్కని నవలో, నాటకమో, పద్యకావ్యమో వ్రాయవచ్చును. అట్టి ఆలుమగల నడుమ పొరపొచ్చాలు కల్పించటం, వాటిని పరిష్కరించటం, తన్మూలంగా కథకు అందమైన ముగింపు ఇవ్వటం అంత తేలిక కాదు వీటిని ఒకవేళ సాధించినా శాలీనుని నిగూఢ మనస్తత్వం చిక్కదు.

అలఘువ్రతుని చరిత్రను వేరుపరచి నిరపేక్షంగా వ్రాయవచ్చు. అప్పుడది పౌరాణిక కథో లేక బృహత్కథాంతర ఖండమో అయి అన్నదానమహిమను అభివర్ణిస్తుంది. అయితే కవిలోక సూరుడైన సూరన సాధించిన వైచిత్రిని కోలుపోతుంది. వ్యాసమహర్షి అంతటివాడు తన భారతం వింటే కలిగే ప్రయోజనాన్ని 'తరచుగా ఉపాఖ్యానాల చివర ఫలశ్రుతి రూపంతో చెప్పుకోవలసివచ్చిందే కాని దానిని ఇతివృత్త శరీరాంగంగా చేయలేకపోయాడు. ఆయనకు అట్టి శక్తి లేదని కాదు. అట్టి ఆలోచనే కలుగలేదు. గడుసరియైన సూరన తన కావ్య ఫలశ్రుతిని కథాంతర్భాగం చేసి వైచిత్రిని సాధించాడు.

రంభల కలహం, మృగేంద్ర వాహనా మణిహారాల వృత్తాంతాలు మనోజ్ఞాలైనా కథా శరీరం నుంచి విడదీయలేము. ఒకవేళ విడదీస్తే ఖండిత పృథక్కృతాంగాల వలె నిర్జీవాలు, నిరుపయోగాలూ అవుతవి.

అందువల్ల కళాపూర్ణోదయ ఘట్టాలు అన్య కవులకు దురవాపాలూ దురాలోకాలూ అయిపోయాయి.

వాస్తవానికి కళాపూర్ణోదయంలోని సొగసు చాలవరకు కథా సంవిధానం మీదనే ఆధారపడి వుంది.

కథ అన్నప్పుడు అనేక వృత్తాంతాలు, కార్యములు, ఘటనలు, సన్నివేశాలు వుంటవి. విభిన్న పదాలను అర్థవంతంగా సరసంగా తీర్చి వాక్యాన్ని ఘటిస్తున్నట్లు, రకరకాల రంగు రంగుల పూలను సంస్థానుగుణంగా, ఆహ్లాదకరంగా ప్రయోజన సాధకంగా కూరుస్తున్నట్లు వృత్తాంతాలను కూర్చడంలోనే సంవిధాన వైచిత్రి గోచరిస్తుంది.

కళాపూర్ణోదయంలో కలభాషిణి ప్రాథమిక వృత్తము, నారద తుంబురుల కలహం, మణికంధరుని తీర్థయాత్ర, మణిస్తంభుని వృత్తాంతమూ, రంభల కలహము, సుగాత్రి శాలీనుల కథ, సరస్వతీ చతుర్ముఖుల క్రీడ, స్వభావుని ఉదంతము, కళాపూర్ణుని జన్మము, శల్యాసురుని వృత్తాంతము, అలఘువ్రతుని చరిత్ర, మధురలాలసా కళాపూర్ణుల వివాహం, కళాపూర్ణుని జైత్రయాత్ర, సత్వదాత్ముని పూర్వచరిత్ర, లక్ష్మీనారాయణ సంవాదము అన్న ఘట్టాలు క్రమసంవిహితాలు.

కాలక్రమాన్ని బట్టి వీటిని ఏర్పాటు చేస్తే కథను సరస్వతీ చతుర్ముఖ క్రీడతో ప్రారంభించాలి. సూరన ఈ క్రమం త్రోసిపుచ్చి కలభాషిణీ వనవిహారం ఘట్టంతో ప్రారంభించి లక్ష్మీనారాయణ సంవాదంతో తన కావ్యాన్ని ఉపసంహరించాడు. కవి అనుసరించిన యీ క్రమంలేని ప్రతి అంశమూ బహులార్థసాధకమై సరసంగా ఉన్నది.

సంధ్యంగ ప్రయోజనాలను భరతుడిలా ఉల్లేఖించాడు:

ఇష్టస్యార్థ స్వరచనా, వృత్తాంత స్యానపక్షయం
రాగప్రాప్తిః ప్రయోగస్య, గుహ్యానాం చైవ గూహనమ్
ఆశ్చర్య వదభిఖ్యానాం, ప్రకాశ్యానాం ప్రకాశనమ్
అంగానాంషడ్వ్రధం హ్యేతద్దృష్టం శాస్త్రే ప్రయోజనమ్...

ఈ ప్రయోజనా లన్నిటినీ సూరన తన కథా సంవిధానంతో సాధించాడు. ఏ ఘట్టాన్నయినా చిత్రించటానికి మూడే పద్ధతులు. ఒకటి కథన పద్ధతి; రెండు ప్రయోగపద్ధతి లేదా నాటకీయ పద్ధతి; మూడు మిశ్ర పద్ధతి. కవిగాని, పాత్రగాని వృత్తాన్ని నేరుగా చెప్పటం కథన పద్ధతి. పాత్రల సంభాషణల ద్వారా వృత్తాన్ని ఆవిష్కరించటం ప్రయోగపద్ధతి. వృత్తంలో కొన్ని భాగాలు కవి నేరుగా చెప్పి కొన్నిటిని పాత్రల సంభాషణల ద్వారా ఆవిష్కరించటం మిశ్ర పద్ధతి.

కళాపూర్ణోదయం ఊర్జితకథోపేతమైన మహాప్రబంధం. కనుక యీ మూడు పద్ధతులూ ఆవశ్యకాలే అవుతవి. అయితే యీ పద్ధతీ ప్రయోగంలో కథాసంధాన వైచిత్రి యెంతో సాధించాడు.

ద్వారకా వర్ణనం కవి స్వయంగా చేసి నారదతుంబురుల కలహం, మణికంధరుని తీర్థయాత్రాదికం మణిస్తంభుని చేత కలభాషిణికి చెప్పిస్తాడు. దీనివలన పఠితలకు విస్మయ కుతూహలాలు అధికమౌతవి ఈ మణి స్తంభుడు ఎవడు? కలభాషిణీ నారదాదుల వృత్తాంతాలు అతనికి ఎలా తెలిసాయి? మొదలీతడు దేనికి వచ్చినట్లు? వచ్చి యేమి చేయబోతున్నాడు? ఇలాంటి ప్రశ్నలు అనేకం ఉద్భవిస్తాయి. పాఠకుడు నిర్వేలమైన కుతూహలంతో తరువాతి కథాభాగం చదువుతాడు.

మణిస్తంభుడు కలభాషిణిని మృగేంద్ర వాహనాలయానికి కొనిపోయి ఆ దేవికి బలిపెట్ట బోయి భంగపడి దూరవిక్షిప్తుడై తిరిగి వచ్చి కలభాషిణినేకాక సుముఖాసత్తిమణికంధరులను గూడ కలుసుకొంటాడు. ఈ భాగం కవికథనంతో సాగింది. దీనివలన కథకు జిగిబిగువులు చిక్కాయి.

రంభామాయారంభల కలహం కవి స్వయంగా చెప్పి ఉండవచ్చును. లేదా మణికంధరునిచే గాని కలభాషిణిచేగాని చెప్పించి ఉండవచ్చును. సూరన అట్లు చేయక మణిస్తంభునిచే చెప్పించి అనేక ప్రయోజనాలు సాధించాడు.

అలాగే సరస్వతీ చతుర్ముఖ క్రీడను తానుగాని బాల్యావస్థ దాటిన మరొక పాత్రచేగాని చెప్పించక కవి ఉయ్యాల తొట్టిలోని పసిపాపయైన మధురలాలసచే చెప్పించి ఆశ్చర్యపర్యుత్సు కతలను ఇనుమడింపజేయుటయేకాక పాత్రపోషణల ప్రబల అనౌచిత్య దోష పరిహారణం సాధించాడు.

సత్యాదాత్మని వృత్తాంతమూ, లక్ష్మీనారాయణ సంవాదమూ మధురలాలసచే చెప్పించి మిగిలిన కథా భాగాన్ని కవి నేరుగా వర్ణించి వైచిత్రిని సాధించాడు. వీటన్నిటికంటే కథ సంవిధానంలో సూరన సాధించిన అపూర్వ విశేషం మరొకటి వున్నది.

సాధారణంగా మనం పిల్లలకు కథ చెప్పాలంటే, అనగా అనగా ఒక రాజు, ఆ రాజుకు ఒక కూతురు అని ప్రారంభిస్తాము. అదే పెద్దవాళ్ళకు చెప్పవలసివస్తే రాజు పేరు చెబుతాము. దేశం పేరు పేర్కొంటాము. ఫలాని కాలంలో ఉన్నాడంటాము. ఆ రాజకుమారికి కనులు చేరెడు, కురులు బారెడు అంటాము. ఇవన్నీ దేనికి? నమ్మిక చిక్కటానికి, రూపొందటానికి, రక్తి కట్టటానికి. ఇవన్నీ తరువాతి కథకు భూమికలు. బుద్ధిమంతుడైనవాడు ఈ పేర్లూ భూమికలూ కథతో విరోధించకుండా చూచుకొంటాడు. అంటే వీటికీ కథకూ అంగాంగీ భావం ఉండదు.

దృష్టాంతంగా నలోపాఖ్యానమే తీసుకొందాము. నలుడు నిషధ దేశాధీశ్వరుడు. ఆ నలుని పేరు మరొకటైనా, దేశం వేరొకటైనా, కాలం మారినా ఆ కథ యథాతథంగా సాగిపోవటానికి ఏ ఆటంకాలూ ఏర్పడవు.

కళాపూర్ణోదయంలో అలా కాదు. కొన్ని పాత్రల పేర్లు కవి పేర్కొన్నట్లు లేకపోతే కథ నడవదు. కాదు, కళాపూర్ణోదయమే సిద్ధించదు. ఉదాహరణకు మణికంధరుని పేరే తీసుకోవచ్చును. ఆగంధర్వునికి మణికంధరుడన్న పేరుగాక మయుడనో, గయుడనో చిత్రరథుడనో మరొక పేరు ఉంటే కలభాషిణి తాను నలకూబరుని ప్రేమిస్తున్నానన్న ఆత్మ వంచనకు పాల్పడి ఉండదు. ఆ నలకూబర సమాగమం కోసం మణిస్తంభుని వెంటపోయి హేళి ఘాతంతో మరణించి ఉండేదికాదు. అంటే కళాపూర్ణోదయ కథే ఉండేది కాదు.

అలాగే శాలీనునికి ఉత్తరకాలంలో మణిస్తంభుడన్న వ్యవహార నామం ఏర్పడకున్నట్లైతే సుముఖాసత్తి అన్న నామాంతరం పొందిన సుగాత్రి తన మగనిని మృగేంద్ర వాహనాలయంలో గుర్తించి ఉండేది. అప్పుడు మణిస్తంభుడు మృగేంద్ర వాహన బలి నిమిత్తం కలభాషిణిని ద్వారక నుంచి మైదుపుచ్చికొని రావటానికీ అనంతర కథ జరగటానికీ అవకాశం ఉండేది కాదు.

ఇలా పాత్రల పేర్లను కథతో అవినాభూతులుగా ఏ కవి ముడిపెట్టగలిగాడు?

పాత్రల దేశ కాల జాత్యాది భూమికలను కేవలం సంభావన కోసం కాక కవి కథలోని వివిధ ఘటనలకు సాధకాలుగా నిబంధించాడు. నిజానికివి భారత కర్ణుని సహజ కవచకుండలాలను పరిహసిస్తున్నవి. మణికంధరుడు గంధర్వుడు కాక మానవ మాత్రుడై ఉంటే ఆకాశగమనం ఇష్టరూప గ్రహణం, చిరస్థాయులైన యౌవన జవసత్త్వాలు సిద్ధించి ఉండేవి కావు. ఇట్లే యజ్ఞశర్మ మళయాళ దేశంవాడు కాకపోతే ఓడ వర్తకులకు తన భార్యలను అమ్ముకొని తరువాతి దురవస్థ పొందవీలుండేది కాదు. సుగాత్రీ శాలీనులు కాశ్మీరవాసులు కాకపోతే జాతి స్వభావ విరోధం ప్రాప్తించి ఉండేది.

సూరన కథా సంవిధానంలో మరొక విచ్చిత్తి గోచరిస్తుంది. కవి దుర్ఘట కార్యాలను అభివర్ణిస్తాడు. ''బట్టతలకూ మోకాటికైనా ముడిపెట్టవచ్చును. కాని వీటికి ముడిపెట్టడం ఎలా?'' అని పాఠకుడు విభ్రాంతి విచికిత్సలకు లోనవుతాడు. కవి తరువాత శాలీనుడు తన భార్యయైన సుగాత్రికి సంతానం కలుగకుండునట్లు, సుగాత్రి తనకు సంతానం కలుగునట్లు తమ ఇలువేలుపైన సరస్వతిని వరాలు కోరుతారు. ఆమె ఇస్తుంది. ఇవి పరస్పర విరుద్ధాలు. మఱి ఇచ్చినది సరస్వతీ దేవి. వరాలు వ్యర్థం కావటానికా వీలులేదు. సిద్ధించటానికా మార్గమేది? సూరన నాయికా నాయకుల శీలానికి, సరస్వతీదేవి మహిమకూ అన్యథాత్వం కలుగకుండా రెండు వరాలకూ సఫలత కల్పిస్తాడు. సూరన కథా సంవిధానం ఇలా అపూర్వ మార్గం త్రొక్కడమే కాదు, ఎట్టి నిశిత బుద్ధినైనా తన సమ్మోహజాలంతో బంధించి వేస్తుంది. మృగేంద్ర వాహనాలయంలో సుముఖాసత్తి తానే సుగాత్రినని మణికంధరునకు వెల్లడిస్తుంది. వెంటనే అందుకొని నేనే శాలీనుడను అని మణిస్తంభుడంటాడు. అతడు చెప్పినది నిజమో కాదో తేల్చుకోవటం సుముఖాసత్తికి అవశ్యకం. శాలీనుడు మడుగులో దూకటానికి గల కారణం సుగాత్రీ శాలీనులకు మాత్రమే తెలుసు. ఆ కారణం చెప్పగలిగితే సుముఖాసత్తీ మణిస్తంభులు సుగాత్రీ శాలీనులవుతారు. సుముఖాసత్తి తాను ముందుగా ఆ కారణాన్ని కలభాషిణికి రహస్యంగా చెవిలో చెప్పినా వ్రాసి చూపినా మణిస్తంభుడు తనకున్న దూరశ్రవణ దూరదృష్టులచే గ్రహించి తిరిగి అప్పగించగలడు. కాబట్టి ముందుగా అతనిచే చెప్పించి తరువాత తాను చెబుతుంది. ఇద్దరూ చెప్పిన కారణం ఒకటే కావడం వల్ల మణిస్తంభుడే శాలీనుడని సుముఖాసత్తి నమ్ముతుంది. ఔనౌనని కలభాషిణీ మణికంధరులూ పాఠకులూ సంతోషిస్తారు. పర్యాలోచిస్తే, ఏనాడో ప్రవర్తించిన నారద మణికంధరుల సంభాషణను కలభాషిణికి చెప్పగలిగిన మణిస్తంభుడు తన శక్తులచే శాలీనుని హృదయగత కారణం గ్రహించి చెప్పలేడా? కనుక హృదయగత కారణం చెప్పినంతమాత్రాన మణిస్తంభుడే శాలీనుడని నమ్మటానికి ఎలా వీలుపడుతుంది?

ఇంతకూ శాలీన మణిస్తంభుల అభిన్నతకు ఉపపత్తి కల్పించకుండా కవి తాను కథా సంవిధానం సాగించాడా? దీని పరిష్కారం శ్రోతలే ఆలోచించగలరు.

మొత్తం మీద సూరనగారి కథా సంవిధానంలో ఎన్ని వైచిత్రులనైనా పేర్కొనవచ్చును. వీటన్నిటిని మించిన విశేషం ఒకటి ఉన్నది. సామాన్యంగా కావ్యాలలో కథ కంచికి వెళుతుంది. మనం ఇంటికి వస్తాము. కళాపూర్ణోదయంలోని కథ కంచికి పోక మనతోనే వస్తుంది. ఆ కథా సంవిధాన వైచిత్రి అట్టిది. ★

# శాస్త్ర-కళా దర్శనం

- ఎన్.వి. బ్రహ్మం

మనం కాంక్షించే లక్ష్యం వుంటుంది; దాన్ని సాధించుకోటానికి సాధనాలుంటాయి; వాటిని ప్రయోగించటంలో నిర్దిష్ట నియమాలుంటాయి; ఆ నియమాలచే నిర్దిష్టమైన అనుష్ఠానమే కళ. మనోవిజ్ఞానం రీత్యా చెప్పుకోవాలంటే -సౌందర్యదృష్టి, సార్వకాలిక పాత్రత ధ్యేయాలుగా కలిగి వివేకానికీ మేధకూ చెందిన విశిష్టమైన సృష్టియే కళ. సామాన్యార్థంలో కళ ఇది. విశేషార్థంలో కళాప్రయోగాలే కళలు. ఇవి విభిన్నాలు-గానం, కవిత్వం, శిల్పం, చిత్రలేఖనం వగైరాలూ, వాటిలోని విభిన్నచ్ఛాయలూ.

విస్పష్టమైన వాస్తవమైన ఒక ప్రయోజనాన్ని సాధించటానికి తన జ్ఞానాన్నీ సమర్థతనూ ప్రయోగించటంలో ప్రావీణ్యం ప్రదర్శించేవాడే కళాకారుడు.

నియమంగా కుదింపబడి ఒక క్రమంలో రూపొందింపబడిన వాస్తవాంశాల జ్ఞానమే శాస్త్రం. అంటే మరో వాస్తవాంశంతో సంబంధం లేని ఒక వాస్తవాంశం యొక్క జ్ఞానం శాస్త్రం కాదు. అలాగే ఏ విధమైన పరస్పర సంబంధాలు లేని-ఒక సామాన్యమైననియమం కింద అవగాహన చేసుకోటానికి వీలులేని-అనేక వాస్తవాంశాల జ్ఞానం కూడా శాస్త్రం కాదు. కచ్చితంగా పరిశీలించిన వాస్తవాంశాలను సేకరించటం, తర్వాత ఆ వాస్తవాంశాలను ఒక క్రమంలో సాధారణీకరించటం, అనంతరం యీ సాధారణీకరణాల్ని నియమాలుగా రూపిందించటం, ఆ పిమ్మట యీ నియమాల్ని సమన్వయపరిచే సిద్ధాంతాన్ని కల్పించటం-ఇవి శాస్త్రానికి ముఖ్యాంగాలు. ఇదంతా వివేక స్థాయిలో జరిగేపనే. పై కళా నిర్వచనాన్ని బట్టి శాస్త్రాన్ని జ్ఞానకళగా చెప్పుకోవచ్చు. సామాన్యార్థంలో శాస్త్రమంటే ఇదే. విశేషార్థంలో శాస్త్రప్రయోగాలే శాస్త్రాలు; ఇవి విభిన్నాలు-భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం వగైరా వివిధ రూపాలూ, వాటిలోని విభిన్న శాఖలూ.

'శాస్త్రం' అన్న పదం సామాన్యార్థంలో శాస్త్రదృష్టికీ, 'శాస్త్రాలు' అన్న పదం విశేషార్థంలో వివిధ శాస్త్రాలకూ ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే 'కళ' అన్న పదం సామాన్యార్థంలో కళా దృష్టికీ, 'కళలు' అన్నపదం విశేషార్థంలో వివిధకళలకూ ప్రాతినిధ్యం వహిస్తాయి.

క్లుప్తంగా పోల్చి చెప్పాలంటే-ప్రధానంగా కళ అంతరంగప్రకృతినీ, శాస్త్రం బహిరంగ ప్రకృతినీ అభివ్యక్తం చేస్తుంటాయి. అయితే యీ విభిన్న ప్రకృతుల మధ్య విరోధభావం లేదుకనుక కళాశాస్త్రాల మధ్య కార్పణ్యం లేదు. లేని కార్పణ్యాన్ని కల్పించటం కేవలం కృతక పాండితీ ప్రకర్షమే కాగలదు.

ఒక రకంగా చూస్తే కళ, శాస్త్రం పరస్పరం విడదీయరానంతగా బంధింపబడి వున్నాయి. స్థూలంగా చూస్తే శాస్త్రం జిజ్ఞాసా ఫలితం; కళ సృజన ఫలితం. శాస్త్రానిది ఆలోచన; కళది ఆచరణ. కనుక మానవ స్థాయిలో ప్రతికళకు పునాది శాస్త్రంలోనే వుంటుంది; ప్రతిశాస్త్రం కళలోనే అభివ్యక్తమవుతుంది. కార్యోన్ముఖుడైన కళాకారుడు తెలిసికానీ తెలియక కానీ శాస్త్రవిషయికమైన సూత్రాలనూ నియమాలనూ క్రమబద్ధం కావింపబడ్డ జ్ఞానాన్నీ అనుష్ఠిస్తుంటాడు.

కళాకారునికి అంతర్గత శక్తివల్లనూ ప్రతిభవల్లనూ తన కళాసృష్టిలో శాస్త్రసత్యాలను అనుష్ఠిస్తున్న సంగతి స్పృహలో లేకపోవచ్చు. ఈ 'సహజాత కళా వాసన' శక్తిమంతమైన దైనప్పుడు-అంతర్గతభావనా బలంతో, లేదా అంతఃప్రేరణతో, అంతర్ జ్ఞానం వల్లనూ అధశ్చేతన వల్లనూ సూత్రాలను గ్రహిస్తూ, వ్యక్తిగతానుభవం ద్వారా తన సొంత నైపుణ్యపద్ధతులను పెంపొందించుకొంటూ స్వచ్ఛందంగా సహజంగా తనను తాను వ్యక్త పరుచుకోవచ్చు. అయితే అలాంటి శక్తి అసాధారణం. మహోన్నతమైన సహజ ప్రతిభ కలవాడు సైతం సిద్ధాంతాలనూ నియమాలనూ ఆకలింపుచేసుకొని తనకార్యకలాపాన్ని శాస్త్రదృష్టినుంచి జాగృతితో సందర్శించేదాకా శిఖరాన్ని అధిష్ఠించలేడు.

కళాకారుడు ఆ ఉన్నతస్థానానికి చేరుకున్నప్పుడు అతనికి తత్వశాస్త్రం పట్ల అభిరుచి ఆరంభమవుతుంది. అతని కళ్ళు తెరుపుడు పడతాయి. అతని దృష్టి నిర్మలమవుతుంది. ఆ దశలో అభివృద్ధి చెందాలన్న నిర్ణయం అతనిలో బలపడే కొద్దీ అతని వ్యక్తీకరణశక్తి పెరుగుతుంటుంది.

శాస్త్రజ్ఞుడు అందుకు విరుద్ధం. అతడు సహజాతవాసనతో ఎన్నడు నడవడు; నడిచినా చాల అరుదు. మొదటి నుంచి అతని కళ్ళు తెరుచుకొనే వుంటాయి. తాను చేయదలిచేదేదో తనకు కచ్చితంగా తెలుసు.

అంటే కళాకారునిది లోచూపు; శాస్త్రజ్ఞునిది బయటి చూపు. కళాకారునిది అంతర్ జ్ఞానం; శాస్త్రజ్ఞునిది బహిర్ జ్ఞానం.

తొట్టతొలుత కళాతత్వపరంగా ఖండనకార్యక్రమాన్ని తలపెట్టినవాడు భావవాద తత్త్వవేత్త ప్లేటో అనీ, మండన కార్యక్రమం చేపట్టిన వాడు వాస్తవవాద తత్త్వవేత్త అరిస్టాటిల్ అనీ, అనంతర కాలంలో కూడా దాదాపు శాస్త్రజ్ఞులెవ్వరూ కళాతత్వం మీద కత్తికట్ట లేదనీ, శాస్త్రతత్త్వమూ కళాతత్త్వమూ పరస్పర విరోధానికి దిగకుండా చెట్టపట్టాలు పట్టుకొని గుట్టుగా ఒకదానితో ఒకటి కలిసి కాపురం చేస్తున్నాయనీ, మానవుని మస్తిష్కంలో పక్కపక్కల నివసిస్తూ సహజీవన విధానాన్ని పాటిస్తున్న కళా-శాస్త్రతత్వాల మధ్య ఏదో కార్పణ్యమున్నట్లు కజ్జాపెట్ట బూనటంలో ఔచిత్యమేమాత్రం లేదనీ గుర్తించటం అవసరం. కళాతత్వ-శాస్త్రతత్వాల మధ్యనేకాదు; శాస్త్రతత్వ-మతతత్వాల మధ్యకూడా ఈనాడు ప్రచారమవుతున్నంత అఖాతం లేదు నిజానికి. మతాల్నీ మతతత్వాన్ని వేరుచేసి చూడలేకపోవటం వల్ల యీ దోషం దొర్లుతున్నది. కళాతత్వం లాగా, శాస్త్రతత్వంలాగా, నీతితత్వం లాగా మతతత్వం కూడా స్థిరమైనదే. కళలలాగా, శాస్త్రాలలాగా, నీతులలాగా మతాలుకూడా పరిణామ శీలాలు. ఈ వాస్తవం దృష్టిలో వుంచుకొంటే మిగతాతత్వాల వలెనే మతతత్వాన్ని కూడా కొట్టివేయటానికి వీలులేదు.

నేనీ మాటంటే 'హేతువాదు'లు హేతివాదులవుతారు. భగ్గున మండిపడతారు; కత్తులు దూస్తారు. ఏమయినా హేతువాదానికి పునాదులు వేసిన థామస్ అక్వినాస్ లాంటి మతవాదుల బుర్రల్లో మతతత్వం హేతుతత్వం కలిసి మెలిసి వుండలేదా? హేతుదృష్టి (Reason) అన్నిటికి మూలమనీ, ఆఖరుకు దేవుని ఉనికిని నిరూపించాలన్నా హేతుదృష్టివుండి తీరాలనీ, దాన్ని విడనాడితే మానవుడే లేడనీ అన్న స్వామి వివేకానందలో మతవాద-హేతువాదాలు

కలిసి కాపురంచేయలేదా? ఉన్నత స్థితికి చేరుకున్న ప్రతిమతమూ ఎప్పుడూ దైవాని(God) కన్నా శివా(Good)న్నే ఎన్నుకొన్నదన్న స్వామి రామతీర్థవిషయమేమిటి?

ఈనాడు హేతువాదులమనీ మానవవాదులమనీ భావించే చాలమంది ప్రముఖుల్లోకేసి హేతువాదం, మానవవాదం యీ మతవాదుల్లోనే స్పష్టంగా కనిపిస్తుంది. దాదాపు సంస్కర్త లంతా మతదృష్టి కలవారే; దైవ విశ్వాసమున్న వారే. వారి దైవాలు వారి సాంఘిక కృషికి అడ్డు నిలవనంతటి బుద్ధిమంతులు. అలాంటప్పుడు హేతువాద వికాసానికి ఆస్తికవాదం అడ్డు నిలిచిందెక్కడ? నాస్తికవాదం నిలవందెక్కడ?

హేతువాదం-నీతివాదం-మతవాదం-మానవవాదం-ఆస్తికవాదం-నాస్తికవాదం- కళా వాదం- శాస్త్రవాదం...వగైరాలు అభ్యుదయదాయకాలా కాదా అన్నది ఆయా ముద్రలమీద ఏమీ ఆధారపడి వుండదు. ఆ ముద్రలను తగిలించుకొన్న మనుషుల మనోవికాసం మీదా సంస్కారం మీదా ఆధారపడి వుంటుంది. వాటికి జ్ఞానం మీటగా పని చేస్తుంది. జ్ఞానమంటే కొన్ని పరిమితులకు లోనైన శాస్త్రజ్ఞానం కాదు. మానవునకు సంబంధించిన సమగ్రజ్ఞానం. ఈ సమగ్రజ్ఞానమున్నవాడు 'ఆస్తికవాది'కానీ 'నాస్తికవాది'కానీ అభ్యుదయవాదిగా తేలగలడు. అట్టి జ్ఞానం లేనివాడు 'మతవాది'కానీ 'మానవవాది' కానీ కంటూకనలేని, వింటూవినలేని మూర్ఖశిఖామణే అవుతాడు. కాబట్టి మనిషికి ఆలోచించే సంస్కారం, వాదించే సంస్కారం మాత్రమే చాలదు. ఆచరించే సంస్కారం, సాధించే సంస్కారం ముఖ్యంగా కావాలి. ఉదాహరణకు నేను రాతల్లో కూతల్లో హేతువాదం ఒలికిస్తూ, మానవవాద మంత్రాలు జపిస్తూ చేతల్లో కులతత్వవాదిగా అవినీతి ప్రోదిగా ప్రవర్తిస్తున్నాననుకోండి. అప్పుడు నా హేతువాదం మంటకలవనా? పయోముఖవిష కుంభాలూ, తేనెపూసిన కత్తులూ పట్టుబడ్డేది ఆచరణలోనే కాని ఆలోచనలో కాదు. కనుక మనిషిని విస్మరించే 'మానవవాదు'లున్నారు; మనిషిని మన్నించే 'మతవాదు'లున్నారు. ఈ మానవ వాదులకన్నా ఆ మతవాదులే మనకు మార్గదర్శకులు కావాలి. 'ఏవాదం మనకు ముఖ్యం?' అంటే-వాదప్రాధాన్యతను కొలవవలసింది మనిషితో. మానవుడే అన్నిటికీ కొలమానం. మానవుణ్ణి మానవునిగా మన్నించలేని వాడు పేరుకు మానవవాది అయినా అతడు నిజానికి మానవహంతకుడు. ఏ తత్వం యొక్క విశిష్టతను నిర్ధారణ చేయాలన్నా మానవుణ్ణే ప్రమాణంగా స్వీకరించాలన్న మానవకేంద్రభావన మతవాద-మానవవాదాలకేకాదు, కళాతత్వ శాస్త్రతత్వాలకు కూడా వర్తిస్తుంది.

ఈజగత్తులో ఏదైనా అజ్ఞాతంగా వుండవచ్చు కాని అజ్ఞేయంగా వుండదనటం పరిపాటి అయింది; అంటే-తెలుసుకోబడనిది వుండవచ్చు, గాని తెలుసుకోరానిది వుండటానికి వీలులేదన్నమాట. ఇలా ఎక్కువగా అనేది శాస్త్రలుబ్ధ మానవులే. కాని కేవల శాస్త్రపద్ధతి ద్వారా అయితే మటుకు తెలుసుకోగలది అతి పరిమితం కనుక తెలుసుకోరానిదే అనంతం. అందువల్ల 'శాస్త్రం కేవలం సత్యాలనే తెలుసుకొంటుంది', 'శాస్త్రమంటే వాస్తవికతను గూర్చిన జ్ఞానమే' అనే ప్రకటనలు సత్యాలుకావు; వాస్తవాలు కావు.

'సత్యం' వస్తుపరమైన సంపూర్ణ జ్ఞానం. వాస్తవానికి వాస్తవికత కూడా అదే ఇంచుమించు. అలాంటి 'వాస్తవిక సత్యాన్ని శాస్త్రమే కాదు-మానవుని కందుబాటులో వున్న ఏ ఒక్క జ్ఞానప్రక్రియ, ఏనాటికీ తెలుసుకోజాలదు. మానవుడు యీ పరిమిత సాధనాలతో దేశ-కాల పరిస్థితులు విధించే పరిమితులకు లోనై సత్యశోధన కావిస్తుంటాడు. కాబట్టి శాస్త్రంకా

మరొకటి కానీ మానవుని కందివ్వగల జ్ఞానం వస్తుగత సత్యంలో ఒక అంశంగా మాత్రమే వుంటుంది. సత్యభాగంగా జ్ఞానం కూడా సత్యమే అనే స్ఫూర్తి పండితమ్మన్యుల్నే బోల్తాకొట్టి స్తుంది. ఈసూక్తిలో సత్యాని కర్థం 'మిథ్యకాని'దనే కాని పూర్ణజ్ఞాన మని కాదు. అలావస్తే ప్రపంచంలో ఏ మనిషి కనుగొనేది సత్యాంశంకాదు? సత్యాంశమైన జ్ఞానాన్ని నిర్ణయించేది దేశ-కాల-పరిస్థితులతో పాటు మానవుడుపయోగించే సాధనం కూడా. మిగతా సాధనాలన్నీ పరిమిత 'అసత్యాల'నందిస్తుంటే, శాస్త్రసాధనమొక్కటే అపరిమిత సత్యాన్నిస్తుందనటం అవగాహన లోపించటం వల్లనే. మానవుడు గ్రహించేదేదీ మిథ్యకాదు. అసలు మిథ్య మానవుని అనుభవం లోని కెలారాగలదు? నేడు ఒప్పుగా కనిపించేవి రేపు తప్పులని రుజువైతే మొదటి ఒప్పుల్ని మిథ్యలు అంటానంటే-అప్పుడు శాస్త్రసత్యాలూ మిథ్యలే. సత్యమంటే వస్తుపర మైన పూర్ణజ్ఞానమన్న తాత్వికార్థంలో శాస్త్రం తెలుసుకొనేది సత్యాలు కావు, కేవలం సత్యశకలాలైన జ్ఞానాంశాలు. సత్యం మారనిది; జ్ఞానం మారేది.

దేశ-కాల-పరిస్థితుల ప్రభావమలా వుంచి-శాస్త్రానికి లక్ష్యం వస్తులక్షణాలలో కొలతల కందే(పొడవు, బరువు మొదలైన) ప్రాథమిక గుణాలను పరిశోధించటమే అనీ, కొలతలకందని (మెత్తన, చల్లన మొదలైన) ఆనుషంగిక గుణాలతో శాస్త్రానికి ప్రమేయం లేదనీ, ఒకవేళ వున్నా కొలతల పరిభాషలోనికందించగల మేరకేననీ, శాస్త్రాని కీ హద్దు ప్రాచీన గ్రీకు విజ్ఞానులచే కల్పింపబడి గలెలియోచే ధ్రువపరచబడిందనీ మరవకూడదు. ఇలా పాక్షిక వైఖరితో శాస్త్రానికి సత్యం గోచరించడం అసంభవం. పైగా మానవుల స్థాయిలో వస్తువుల ప్రాథమిక గుణాల కన్నా ఆనుషంగిక గుణాలకే ప్రాధాన్యమెక్కువ. అలాంటివాటిని అజలోకి తీసుకోని పాక్షిక దృష్టికల శాస్త్రం సత్యాలనే తెలుసుకొంటుందనటం కన్నా అసత్యం మరొకటుండదు.

శాస్త్రం వస్తువుల ప్రాథమిక గుణాలనైనా కొన్ని స్థిరపరిమితులకు లోబడి అవగాహన చేసుకోవలసిందే. ఎందుకంటే శాస్త్రం కేవలం ఇంద్రియగోచర జగత్తును మాత్రమే బాహ్యంగా గ్రహించి వివరించగలదు. ఇంద్రియాలకున్న గ్రహణశక్తి ఎంత పరిమితమో ఎవరికి తెలిసినా తెలియకపోయినా శాస్త్రజ్ఞులకు తెలియనిది కాదు. ఊదారంగు తరంగదైర్ఘ్యం దాదాపు 4,000 ఆంగ్‌స్ట్రమ్ యూనిట్లు (ఆంగ్‌స్ట్రమ్ యూనిట్ అంటే సెంటీమీటరులో 10కోట్ల వంతు). ఎరుపురంగు తరంగదైర్ఘ్యం దాదాపు 8,000 ఆంగ్‌స్ట్రమ్ యూనిట్లు. ఈరెండింటి మధ్య తరంగదైర్ఘ్యం గల కాంతి మన కందిచ్చే జగత్తును మాత్రమే ఏనాటికైనా మన కన్ను కనగలదు. అలాగే సెకనుకు 20 మొదలు 2000 సైకిల్సు ఫ్రీక్వెన్సీగల శబ్ద తరంగాలను మాత్రమే మన చెవి వినగలదు. కనుక పరిమిత శక్తిగల మన ఇంద్రియాలకు పరిమిత జగత్తు మాత్రమే గోచరం కాగలదు. ఈ పరిమితులకు ఎగువనగానీ, దిగువనగానీ వున్న జగత్తులను తెలుసుకొనే అవకాశం శాస్త్రపరిశోధనకు అత్యంత స్వల్పంగా మాత్రమే వుండగలదు. ఎక్స్-ఆల్ఫా -బీటా-గామా-కాస్మిక్ వగైరా కిరణాలనైతే శాస్త్రం పట్టుకోగలిగింది కాని ఆ కిరణాలు చూపే ప్రపంచం మానవుని కేనాటికైనా అందని మ్రాని పండుగానే వుండిపోవచ్చు. శాస్త్రజ్ఞుని కింకా అందని కిరణాలూ అవి గోచరపరిచే జగత్తులూ అనూహ్యాలు.

కాబట్టి ఇంద్రియాల పరిమిత గ్రహణశక్తిపై ఆధారపడి దేశ-కాల-పరిస్థితుల ప్రభావానికి లోబడి, నిర్దిష్టపరిమిత సాధనాలతో వస్తువుల అంతర్గతవిలువలకు దూరమైన బాహ్యజ్ఞానాన్ని

మాత్రమే పట్టుకోగల శాస్త్రానికి వాస్తవిక సత్యం ఎప్పుడూ ఎడంగానే వుంటుంది. కనుక శాస్త్రసత్యం సైతం సాపేక్షమే.

ప్రకృతి యొక్క బయటి రూపాలూ లోపలిగుణాలూ అనంతాలు. ప్రపంచంలోని వివిధ రేడియో కేంద్రాలు ప్రసారంచేసే వివిధ విద్యుదయస్కాంత తరంగాల లాగా అవన్నీ మనల్ని ఆవరించి అంటిపట్టుకొనే వుంటాయి. అయితే మన రేడియోసూచికను 400 మీదికి నడిపితే, 400 మీటర్ల తరంగదైర్ఘ్యంగల విద్యుదయస్కాంత తరంగాలను మాత్రమే శబ్దతరంగాలుగా మార్చి వినిపించినట్లు-ప్రకృతియొక్క రూపగుణాలను పట్టివ్వటంలో వివేకం ఒకస్థాయిలో మాత్రమే వినియోగపడుతుంది. ఉద్వేగం మరొక స్థాయిలో ఉపకరిస్తుంది. ప్రకృతిని అవగాహన చేసుకోవటంలో ప్రయోగం ఒకస్థాయిని పట్టిస్తే, యోగం మరోస్థాయిని పట్టిస్తుంది. వీటిలో ఒక స్థాయి సత్యమై మరోస్థాయి అసత్యమనుకోపటం హాస్యాస్పదం. 400 మీటర్ల తరంగాలలాగ ప్రకృతిలోని నియమబద్ధత ఒక స్థాయి మాత్రమే. దానిని దాని సమాంతర లక్షణమైన వివేకం పట్టేయగలదు; దాని ఫలితం శాస్త్రం. అలాగే ఉద్వేగం పట్టేయగల ప్రకృతిస్థాయి వేరు; దాని ఫలితం కళ. ప్రధానంగా శాస్త్రం ఆలోచనాత్మకం; కళ ఆచరణాత్మకం. రెండూ మనిషికి సంబంధించినవే; మనిషి సాధించేవే. అయితే వీటిలో ఒకటి సాధించే పని రెండోది సాధించజాలదని బాధపడటం వృథా. రెండోది సాధించే దాన్ని మొదటిది సాధిస్తుందా ఏమిటి? అలా సాధించాలనే వాదం- నీకు నాలాగా మొరగటం చేతకావటం లేదని కుక్క, నీకు నాలాగా ఓండ్ర పెట్టడం చేతకావటం లేదని గాడిద తగవులాడు కొన్నట్లుంటుంది.

ప్రకృతి అనంతమైనది; అవ్యయమైనది. అందులో మనకు పట్టుపడ్డ స్వల్పాతి స్వల్పమైన భాగమే శాస్త్రం. ఈ శాస్త్రం ఇంకెంతభాగాన్ని పట్టుకొన్నా దాని మాటున దాగివుండే సురక్షితప్రాంతాలెప్పుడూ అనంతంగా అవ్యయంగా మిగిలే వుంటాయి. వాటిలో అసమగ్రమైనప్పటికీ అద్భుతమైన మన ప్రపంచాన్ని జిజ్ఞాసాత్మకమైన శాస్త్రమూ, రసాత్మకమైన కళా నిరంతరం నిర్మిస్తూనే వుంటాయి.

(సశేషం)

---

## Famous Medical Advances 20th Century

1. Vaccines
2. Anesthesia
3. Hypodermic neddle
4. Antiseptic
5. X-Ray
6. Antibiotics
7. Birth Control Pills
8. Organ transplants
9. Genetic Engineering

# రాహుల్ సాంకృత్యాయన్: కొన్ని జ్ఞాపకాలు

– డా. సంజీవదేవ్

జీవించి వున్నప్పటికంటే మరణించిన తరువాత కొందరికి విలువ పెరిగేమాట సత్యం. అయితే ఈ సత్యం అందరిపట్ల వర్తించదు; రాహుల్ సాంకృత్యయన్ పట్ల అసలే వర్తించదు.

రాహుల్ సజీవుడై వున్నప్పటి విలువకంటె ఆయన మృతుడైన తరువాత ఆయన విలువ హెచ్చలేదు. తగ్గనూలేదు. ఆయన ప్రధానంగా మేధాజీవి. చివరకు మరణించడం కూడా మేథావ్యాదితోనే.

అది 1944. అప్పటి బెజవాడ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పుట్టపర్తి శ్రీనివాసాచారి గారింట నేను, రాహుల్, శ్రీనివాసాచారిగారు భోజనం చేస్తున్నాం. రాహుల్ అన్నాడు ''మీవూరు వస్తాను కాని నన్ను అమరావతీ, నాగార్జునకొండా చూపించి తీసుకువస్తారా!'' అని. శ్రీనివాసాచారిగారు కూడా అది బాగుంటుందని ప్రోత్సాహం ఇచ్చారు రాహుల్‌కు, నాకు కూడా.

అంతటితో ఆ రోజే నేను, రాహుల్ తుమ్మపూడి వచ్చేశాము. అవివాహితుని ఇల్లు ఆయనకు నచ్చింది; అన్నాడు, ''నేను నాలుగు సంవత్సరాల క్రిందటి వరకు మీలాగ అవివాహితుడినే. నా ఏభై ఒకటవ ఏట రష్యన్ వనితను వివాహమాడాను. మీ ఇల్లు కూడా రెండుమూడు సంవత్సరాలలో వివాహితుని ఇల్లుగా మారగలదేమో''.

ఆయనకంటే నేను వయసులో ఇరవై అయిదు సంవత్సరాలు చిన్న. తనలాగ ముదిరిందాక వివాహం నిమిత్తం ఆగవద్దని, లేత వయస్సులోనే గృహస్థుగా మారమని నాకు సలహా ఇచ్చాడు. ఆ రాత్రి మా యింట వెన్నెలతో వెలుగుతున్న వసంతాకాశం క్రింద పడుకొన్నాం. రాహుల్ తన జీవితంలోని ప్రధాన ఘటనలన్నీ చెప్పాడు.

తాను ఒక్క కంబళితో మాత్రమే బౌద్ధ భిక్కుగా హిమాలయాలలో సంచరించడం, టిబెట్‌లో సంచారం, టిబెట్‌నుంచి ఎన్నో కంచర గాడిదల మీద అనేక ప్రాచీన గ్రంథాలను, చిత్రాలను తెచ్చి పాట్నా మ్యూజియం కివ్వడం మొదలైన వెన్నో.

రాహుల్ ఎక్కువగా ఇంగ్లీషులో మాట్లాడేవాడు కాదు. హిందీ లోనే ఎక్కువగా మాట్లాడేవాడు. ఆయననోటి మాటలకంటే వ్రాతలు ఎక్కువ బాగుంటాయి. అంతకంటె ఆయన మౌనం ఇంకా బాగుంటుంది: ఎన్నో భాషలు ఆయనకు కరతలామలకాలు. ఇండో ఆర్యన్, ఇండో చైనీస్, సెమిటిక్ భాషా కుటుంబాలకు సంబంధించిన చాలా భాషలలో ఆయనకు మంచి ప్రవేశం వుండేది.

ఆ రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకు మా పరస్పర జీవితాలకు సంబంధించిన వెలుగు నీడలను ఒకరి కొకరు తెలుపుకొన్నాము. మాట్లాడుతూ మాట్లాడుతూనే ఆయన నిద్రపోయాడు. వింటూ వింటూనే నేను కూడా.

మరుసటి ఉదయం మా ఊరు ప్రక్కన ప్రవహిస్తున్న బకింగ్‌హాం కాలువలో మేముభయులం చాలా సేపు ఈదడం జరిగింది. ఇందులో కూడా ఆయనదే పైచేయి.

రాహుల్ కొంతకాలం లెనిన్ గ్రాడ్ విశ్వ విద్యాలయంలో (రష్యాలో) ప్రాచ్య భాషలకు ప్రదానాచార్యత్వం వహించాడు. అప్పుడు ఆ శాఖలోనే సహచారిణిగా పనిచేస్తున్న ఒక రష్యన్ యువతిని ఆయన

వివాహమాడాడు జీవితంలో మొదటి సారిగా. అప్పుడు ఆయన వయస్సు 51, ఆమె వయస్సు 35 వారికి తరువాత ఒక కొడుకు జనించాడు. ఆయన పేరు ఇదార్.

ప్రథమంలో రాహుల్ పేరు కేదారనాథ పాండేయ. ఉత్తర ప్రదేశ్‌లో జన్మించాడు. సంస్కృత, ప్రాకృత భాషలలో విశేష ప్రజ్ఞ గడించాడు. కొంతకాలం ఆర్యసమాజాన్ని అనుసరించాడు. అనంతరం బౌద్ధ ధర్మావలంబి అయినాడు. బౌద్ధ బిక్షువుగా జీవన యాత్ర సాగించాడు. తరువాత గృహస్థు అయినాడు. గృహస్థాశ్రమం నుంచి సన్యాసాశ్రమాన్ని స్వీకరించడానికి బదులు రాహుల్ సన్యాసాశ్రమం నుంచి గృహస్థాశ్రమం స్వీకరించాడు.

రాహుల్ గొప్ప భౌతిక తాత్వికుడు. ప్రతి సూక్ష్మ విషయాన్ని కూడ భౌతికంగా వ్యాఖ్యానించేవాడు. ఆయన పాండితి అపారం, ఆయన తర్కం సునిశితం. ఆయన పాండితికి ముగ్ధులై పండిత లోకం ఆయనకు 'మహా పండిత' అనే బిరుదును ప్రసాదించింది. బౌద్ధంలోని త్రిపిటకాలను ప్రాకృతంనుంచి హిందీలోకి అనువదించాడు. ఆయన బౌద్ధ పాండితికి మెచ్చి సింహళ బౌద్ధులు ఆయనకు 'త్రిపిటకా చార్య' అనే బిరుదు ఇచ్చారు. కనుకనే ఆయన పూర్తి పేరు 'మహా పండిత రాహుల సాంకృత్యాయన త్రిపిటకాచార్య''.

తుమ్మపూడిలోమా యింట అయిదారు రోజులు గడిపాము. మధ్యలో ఒకటి రెండు దగ్గరి వూళ్ళలోరష్యాలోని వ్యవసాయ పద్ధతి గురించి, విద్యా విధానాన్ని గురించి ఆయన హిందీలో ఉపన్యసించడం, నేను తెలుగులోకి అనువదించడం జరిగింది. రాహుల్ గొప్ప వక్త కాదు. కాని చెప్పేదేమిటో సుస్పష్టంగా, హృదయాలకు అతికేలాగ చెప్పేవాడు.

ఆయన ప్రధానంగా మేధావి. ఆలోచన, విమర్శ, విశ్లేషణ ఆయనలోని ప్రధానశక్తులు. రసానుభూతి ఆయనలో అంతగా కనుపించేది కాదు. ఆయనకు శాస్త్రజ్ఞానం మీద వున్న అనురాగం సృజనాత్మక కళలమీద వుండేది కాదు; ''మ్యూజిక్'' కంటె ''లాజిక్'' ఆయన కెక్కువ ఇష్టం. తనలోని ఈ లోపాన్ని ఆయన సంతోషంగా అంగీకరించేవాడు. తనది కవితాహృదయం కాదని, తన శాస్త్రజ్ఞానమే కళ అని, తన శుష్కతర్కమే తనలోని రసానుభూతి అని ఆయన అంటూ వుండేవాడు.

కాని సన్నిహితంగా వుండి పరిశీలిస్తే తాను స్వయంగా చెప్పుకొన్నంత నీరసుడు ఆయన కాదని తెలుస్తుంది. నేపథ్యంలో ఎంతో రసానుభూతి దాగివున్నట్లు తెలుస్తుంది. రాహుల్‌లో సానుభూతి వ్యక్తరూపంలో కాక అవ్యక్తరూపంలో ఉండేది.

ఒకరోజు అమరావతి పయనించాము. ప్రయాణంలో ప్రతిచోటా ప్రతివారు ఆయన్ను పరిశీలించి చూడకుండా వుండకలిగేవారు కాదు. ఎందరిలో వున్నా ఆ ప్రత్యేకరూపం అందరినీ ఆకర్షించేది. పాలరాతి బుద్ధ ప్రతిమలాగ వుండేవాడు రాహుల్. తెల్లని ఖద్దరు ధోవతిని గాని పైజమాను గాని వేసుకొని పొడుగాటి మిలటరీ జేబులుగల తెల్లని ఖద్దరు చొక్కా ధరించేవాడు. పొడవు, లావు, రంగు అన్నీ కూడా సరిపోను రమ్యంగా వుండేవి. ఒక విధంగా చెప్పాలంటే ఆయనను చూడగానే ఆయనొక అసామాన్యుడని వెంటనే తట్టేది ప్రతివారికి.

అమరావతిలో చూడవలసినవన్నీ చూచి సాయంత్రానికి కృష్ణకు వెళ్ళి కృష్ణలో దిగి ఈదసాగాము. కాని ఆయన పోయిన లోతుకు నేను పోలేక పోయాను. ఎక్కువ లోతుకు పోవద్దని, ఏమైనా ప్రమాదం జరిగితే నేను రష్యాకు కేబిల్ పంపనని, అచ్చటి ఆయన సతీమణి, సుతుడు వార్త అందితే దుఃఖిస్తారని నేను నవ్వుతూ అన్నాను. అందుకాయన అన్నాడు నిప్పువల్ల అయితే తాను మరణిస్తానేమో కాని నీరు వలన మరణించనని.

అమరావతి చరిత్ర అంతా ఆయనకు కంఠోపాఠమే. అక్కడ ఆయన క్రొత్తగా నేర్చుకొనేది ఏమీలేదు.

ఆ రాత్రికి మేము గుంటూరు చెరుకొని తెల్లవారిన తరువాత నాగార్జున కొండకు పయనం సాగించాము. భోజనం వేళకు మాచెర్ల చేరి అక్కడనుంచి మధ్యాహ్నం ఎద్దులబండి మీద నాగార్జునకొండకు కదిలాము. దారిలో అక్కడక్కడ లంబాడీలు కనుపించసాగారు.

నాగార్జున కొండ చరిత్రంతా ఆయనకు కన్నులకు కట్టినట్టుగా తెలుసు. ఇక్ష్వాకుల రాజ్య వివరాలు, శాంతిశ్రీ, శిరిఛాంతమూల సిద్ధనాగార్జునుడు మొదలైన వారిని గురించి ఎన్నో నూతన విషయాలను చెప్పాడు.

రాహుల్ భాషా వైజ్ఞానికుడు, దార్శనికుడు, మాత్రమే కాక గొప్ప చరిత్రకారుడు, పురాతత్వజ్ఞుడు కూడా. నాగార్జున కొండ దగ్గర దొరకిన ఇటుకలు మొదలైన వాటి కొలతలు మొదలైన వాటి వివరాలన్నీ గ్రంథస్థం చేసుకొన్నాడు. శిల్పాలన్నిటినీ సూక్ష్మంగా పరిశీలించి చాలా చాలా పుస్తకంలో వ్రాసుకొన్నాడు. అక్కడి నిపుణుల నుంచి తెలుసుకోడానికి బదులు వారికే ఆయన ఎక్కువగా తెలిపాడు.

ఆ రాత్రి దగ్గరలోని పుల్లారెడ్డిగూడెంలో మకాం పెట్టాము. లంబాడీలు నృత్య ప్రదర్శనం కూడా జరిపారు. చాల ప్రొద్దుపోయే దాకా తన రష్యా నివాసపు అనుభవాలు, తన రష్యన్ భార్య సుగుణాలు, తన తనయుని చిలిపి చేష్టలు, తన హిమాలయ పర్యటనలు, టిబెట్ ప్రయాణాలు, యూరప్ సంచారాలు, జైలు అనుభవాలు మొదలైన వాటిని గురించి చెబుతూనే వున్నాడు విసుగులేకుండా. నేను వింటూనే వున్నా అంతకంటే విసుగులేకుండా.

రాహుల్ గొప్ప రచయిత. హిందీలోనే దాదాపు ఆయన గ్రంధాలన్నీ. ఆయన ఎంత ఆలస్యంగా మాట్లాడుతాడో అంత వేగంగా వ్రాస్తాడు. ఒక్క రాత్రి నిద్రలేకుండా కూర్చుంటే వందల పేజీలు వ్రాస్తాడు. దార్శనిక చర్చలు, చరిత్రాంశాలు, పర్యటనలమీదనే కాక, ఐతిహాసిక నవలలూ మొదలైన విలువగల గ్రంధాలెన్నో రచించాడు. ఆయన రచనలలో ''ఓల్గాసే గంగా'' అనేది చాలా ప్రసిద్ధ రచన.

సుప్రసిద్ధ విద్వాంసుడైన స్వర్గీయ డాక్టర్ జార్జి రోరిక్ (నికొలస్ రోరిక్ జ్యేష్ఠ పుత్రుడు) రాహుల్‌కు సన్నిహిత మిత్రుడు. నేను 1945లో కులూ లోయలోని రోరిక్‌ల దగ్గరకు వెళ్ళినప్పుడు నా దగ్గర వున్న ''ఓల్గా సే గంగా'' అనే రాహుల్ పుస్తకాన్ని చూసి డాక్టర్ జార్జి రోరిక్ తనకు కావాలని తీసుకొన్నాడు. తన దగ్గరిది ఎక్కడో పోయినదట. ఆ పుస్తకం చాల విలువైన రచనని ఆయన అన్నాడు. రాహుల్ పాండిత్యంపట్ల కూడా జార్జి రోరిక్‌కు చాల గౌరవం.

నాగార్జునకొండలో మూడు రోజులు మాత్రమే వున్నాం. ఆ మూడు పగళ్ళూ, మూడు రాత్రులు ఒక్క నిమిషం తీరిక లేకుండా గడచిపోయాయి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో.

రాహుల్‌ను గురించిన జ్ఞాపకాలు రత్నదీపాలు. అప్పుడు నాగార్జున కొండనుంచి ఉత్తర దేశం వెళ్ళి అక్కడనుంచి తిరిగి రష్యా సతీసుతుల దగ్గరకు వెళ్ళిపోయారు.

రాహుల్‌ది విచిత్ర స్వభావం. వ్యతిరేకతకు, భయాందోళనలకు చలించని మనిషి భయాన్ని జయించిన వ్యక్తులలో ఆయనొకడు. జీవన అమరత్వం మీద శాశ్వతత్వం మీద ఆయనకు అభిలాష వుండేది కాదు. క్షణభంగురత్వం గురించి భయం ఎందుకనేవాడు. అమరత్వం శాశ్వతత్వం అనేవి కూడా జీవికి ఒక విధమైన బంధనలే అని చెప్పేవాడు.

సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, మీమాంస, వేదాంత, ఈ షడ్ దర్శనాలను ఎంతగా అధ్యయనం చేశాడో అంతగానే పాశ్చాత్య దర్శనాల్ని కూడా థేల్స్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ మొదలు మార్క్స్, ఎంజిల్స్, జీన్‌పాల్ సార్త్రే వరకు అధ్యయనం చేశాడు.

రాజకీయాలలోనూ జీవన విధానంలోనూ కూడా రాహుల్ వామపంథి, ఆయన వాస్తవిక వా భౌతిక వాది. అతీంద్రియ విషయాల మీదకంటే ఇంద్రియ గ్రాహ్య విషయాలమీద ఎక్కువ మొగ్గు.

ఆరోజు నాగార్జునకొండ నుంచి నావద్ద వీడ్కోలు తీసుకొనే సమయంలో అన్నాడు ''మళ్ళీ మ త్వరలో కలుసుకోగలం'' అని. త్వరలోనే కాదు, ఆలస్యంగానే కాదు. శాశ్వతంగానే మళ్ళీ మే కలుసుకోవడం జరగలేదు. ★

## COMMUNISTS AND PARTITON

Sir,– Mr Gurudas Dasgupta has distorted history (Ayodhya Recce, December 17 18). Hindu fundamentalists did not connive with the Muslim League to demand a division of the country on religious lines. From March 22 to 24, 1940, the All-India Muslim League under Jinnah at its Lahore session demanded a separate homeland for the Indian Muslims with the five Muslim-majority provinces of Bengal, Punjab, Sind, Baluchistan and NWFP. The CPI, of which Mr Dasgupta is a member, supported the League by advocating the right of Indian Muslims to self-determination. The CPI was then a war ally of the British rulers in India.

Except for C.R. Rajagopalachari, no other Congress leader supported the demand. At a Srinagar meeting on June 1, 1940, Nehru deprecated the idea of dividing India into Hindu and Muslim States. On May 1942, the AICC rejected the Rajagopalachari resolution on self-determination by Muslims. The Congress, however, agreed to the partition on communal lines only after the Muslim League Government of Bengal and Punjab organized the great killings of Hindus and Sikhs in Calcutta and Noakhali from August to October 1946 and at Rawalpindi, Multan and Amritsar in March 1947.

Credit goes to Dr Shyama Prasad Mookerjee and Master Tara Singh for demanding the partition of Bengal and Punjab on a religious basis before the formation of Pakistan with Muslim-majority areas. Mr Jyoti Basu, then the solitary Communist legislator in India, supported them and voted for the partition of Bengal in the Bengal Legislative Assembly rejecting the demand for a united Bengal advocated by Sarat Chandra Bose and H.S. Suhrawardy. N.C. Chatterjee, then a Hindu Mahasabha leader, spearheaded the campaign for partitioning Bengal.

"Hindu" Communists then left "Muslim" East Pakistan and west Punjab for India. Soon in Kerala, the Communists formed a Government in alliance with IUML and created the first Muslim district at Mallapuram.

Recently, Mr Indrajit Gupta, and Mr Somnath Chatterjee, in company with Mr S Sahabuddin, objected to the singing of Vande Mataram in Parliament on the ground that the All-India Muslim League of Jinnah had objected to this song in the twenties.

With such "glorious" records of his own party, Mr Dasgupta should have thought twice before indicting Hindus.

Mr Dasgupta has posed the question: "Should India go the way of a Soviet Union? Does he believe that the secular Soviet Union collapsed because of Russian Christian chauvinism? Does he think that 50 million Sunni Muslims in six Central Asian republics declared independence in their quest for Muslim identity? If secularism failed in the Soviet Union, what guarantee is there for its success in India? - Yours, etc., S.K. DUTTA

Calcutta, 19th December 1992

**Curtsey** to STATESMAN, Delhi.

# ప్రేమించడం ఒక కళ

**Art of Loving**
**By ERICH FROMM**

**BANTAM,**
NEW YORK

## పుస్తక సమీక్ష

జీవరాశులన్నింటిలో మనిషి ఒక్కడే తన అస్తిత్వాన్ని బాధాకరమైన, సంకటమైన సమస్యగా గుర్తించినవాడు. ఏ ఇతరజీవి ఈ అస్తిత్వ సమస్యను ఇలా ఎరగలేదు. దీనికి కారణం మనిషికి ఆత్మ చైతన్యం ఉండడం. ఇతర జీవులకు చైతన్యం ఉందికాని వాటికి ఆత్మ చైతన్యం లేదు. మనిషికి చైతన్యం ఉంది. అది ఉందనే సంగతికూడ అతడికి తెలుసు. జంతువుకు చైతన్యం ఉంది. కాని అది ఉందని దానికి తెలియదు. ఈ తేడాలో మనిషి ఇతర జీవులకంటె ఒక మెట్టు పైన ఉన్నాడు. ఈ విధంగా తనను తాను 'ఎరిగే' సమస్యను ఏనాడైతే మానవుడు ఎదుర్కొన్నాడో ఆనాటినుంచే అతనికి కష్టాలు ప్రారంభమయ్యాయి. తనను తాను ఎరగడమంటే, ''తాను వేరు, ఇతరులు వేరు'' అని గుర్తించడం. ఎప్పుడైతే ''నేను''. ''నీవు''లు ఏర్పడ్డాయో ''వేరుతనం'' అనే అడ్డుగోడ మనిషికి మనిషికి మధ్య లేచింది. ఫలితంగా మనుషుల మధ్యలో ఉండిగూడ మనిషి ''ఏ కాకి'' ''బాహిరకుడు'' అయ్యాడు.

ఈనాటి సమాజం బహిరత్వ సమస్యను (Problem of Alianation) అంటే ''నేను ఏకాకిని నాకు ఎవరూ లేరు'', ''నేను పదిమందిలో ఉన్న వెలుపలి వాడిని నాకు ఆధారపడడానికి ఎవరూలేరు'' ''నేను దేవునికి, ప్రపంచానికి, ప్రకృతికి, మానవాళికి వెలుపలివాడిని'' ''అసలు నాకు నేనే దూరుడును'' ''నాకు, నేను కొత్తవాడిని, నేనెవరో నేనెరుగని వాడిని'' అనే భావాన్ని - ఎదుర్కొంటున్నది. దీనికి పరిష్కారం...? సరైన మందు ''ప్రేమ'' అంటారు ఎరిక్ ఫ్రామ్.

ఎరిక్ ఫ్రామ్ మానవతావాద మనోవిజ్ఞాన శాస్త్రవేత్త. వారి మానవతా సిద్ధాంతాలు, ప్రేమ సిద్ధాంతం మహోన్నతాలు. పై పుస్తకాన్ని సమీక్ష ద్వారా తెలుగు పాఠక లోకానికి అందించాలనే తాపత్రయమే యీ సమీక్షా వ్యాసము.

– సమీక్షకుడు: అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

ప్రేమ ఒక కళా? అలా అయితే దానికి జ్ఞానం, సాధన కావాలి. ప్రేమ అహ్లాదకరమైన ఒక సంవేదనా? దాని అనుభవం యాదృచ్ఛికమా? ఒకడి అదృష్టం పండితే అతడు "అందులో పడటానికి'' వీలైనదా (ప్రేమలో పడతారు–అని అంటారు)?

ఈ చిన్న పుస్తకం మొదటి సిద్ధాంతం మీద ఆధారపడి సాగుతుంది. కాని ఈనాడు చాలామంది రెండవ సిద్ధాంతాన్నే నమ్ముతారనడంలో సందేహం లేదు.

ఎవరైనా, ప్రేమ ముఖ్యమైంది కాదంటారని కాదు నేననేది. అదంటే వాళ్ళు ఆవురావురు మంటారు. సుఖాంతాలు, దుఃఖాంతాలు అయిన ప్రేమ కథల సినిమాల నెన్నింటినో వాళ్ళు చూస్తూనే ఉంటారు. వేలకొలది నిరర్థకమైన ప్రేమగీతాలను ఆలకిస్తూనే ఉంటారు. అయినా ప్రేమను గురించి కొంత తెలుసుకోవలిసింది ఉన్నదని ఏ ఒక్కడు గుర్తించడు. ఈ విలక్షణమైన దృక్పథం అనేక విషయాలమీద ఆధారపడి ఉంది. ఈ విషయాలు విడివిడిగాగాని, కలిసికట్టుగా గాని అదే దృక్పథాన్ని బలపరుస్తాయి. చాలామంది దృష్టిలో ప్రేమ అంటే ప్రేమించే సామర్థ్యం కాదు. ప్రేమించడం కాక ''ప్రేమించబడడం'' వారి దృష్టిలో ప్రేమ. కనుక వారికున్న సమస్యల్లా ప్రేమింబడడం ఎలా ప్రేమార్హంగా(lovable) ఉండడమెలా అని?

దీనిని సాధించటానికి వారు తొక్కే మార్గాలు అనేకం. ఒక మార్గం, ముఖ్యంగా మగవాడు అనుసరించే మార్గం, ప్రయోజకుడనిపించుకోవడం. సంఘంలో అతని స్థాయినిబట్టి ధనాన్ని అధికారాన్ని సంపాదించడము. ఇంకొక మార్గం, ముఖ్యంగా స్త్రీ అనుసరించేది, అకర్షణీయంగా కనిపించడం; శారీరకాలంకరణలు-కేశ, వస్త్రాలంకరణలు మొదలైనవి చేసుకోవడం. ఆకర్షవంతంగా కనపడడానికి ఆడ, మగ కూడా అనుసరించే ఇతర మార్గాలు కొన్ని ఉన్నాయి: సభ్యతతో సంచరించడం, ఆసక్తికరంగా మాట్లాడటం, పరోపకారిగా ఉండడం, నమ్రతను పాటించడం, నిగర్విగా ఉండడం, ఎవరిని నొప్పించకుండ ఉండడము. సమాజంలో ప్రయోజకుడుగా ఉండడానికి, స్నేహితులను పెంచుకోవడానికి ఇతరులను ప్రభావితం చేయడానికి ఏ మార్గాలైతే ఉపయోగిస్తామో ప్రేమార్హంగా ఉండడానికి అవే మార్గాలు ఉపయోగిస్తాము. అసలు విషయం చెప్పాలంటే మన సంస్కృతిలో ప్రేమార్హత అంటే, ప్రజాయే ద (Popularity) కి, లైంగికంగా నచ్చేట్లు (Sex appeal) కనిపించడానికి మధ్యగల మిశ్ర (Mixture) స్థితి అనుకొంటున్నారు.

''ప్రేమను గూర్చి నేర్చుకోవాల్సింది ఏమీ లేదు,'' అనే వైఖరి వెనుక మరొక సిద్ధాంతం గూడ ఉన్నది. ప్రేమ సమస్య అనేది (ప్రేమ) వస్తువు (object)కు సంబంధించిన సమస్యేకా (ప్రేమించడానికి కావలసిన) శక్తి (faculty)కి సంబంధించిన సమస్య కాదు. ప్రేమించడ తేలికే, కాని కష్టమంతా సరైన ప్రేమ వస్తువు(love object) చేజిక్కించుకోవడంలోను ప్రేమించబడడంలోను ఉందని జనం భావిస్తారు. ఈ వైఖరికి కారణం ఆధునిక సమా వికాసంలో ఉంది. ప్రేమ వస్తువును ఎన్నుకోవడంలో 20వ శతాబ్దంలో వచ్చిన మార్పు ఒక కారణము. విక్టోరియా కాలంలో, సనాతన సంస్కృతిలో వలె, ప్రేమ అనేది, దానంతట పెళ్లికి దారితీసే యాదృచ్ఛిక వైయక్తిక అనుభవం కాదు. 'పెళ్ళి' అనేది లోకాచార ప్రకారం-ఇరుపక్షాల కుటుంబాలద్వారా కాని, పెళ్ళిళ్ళ పేరయ్యల ద్వారాగాని, లేక అట వంటి మధ్యవర్తుల లేకుండాగాని-జరిగేది. అది సామాజిక ధర్మాలమీద అధారపడి జరిగేది ఒకసారి పెళ్ళి అంటూ జరిగితే ప్రేమ దానంతటదే పుట్టుకొస్తుందని భావించేవాళ్ళు రోజుల్లో. గత కొన్ని సంవత్సరాలుగా, పాశ్చాత్య ప్రపంచంలో, కాల్పనిక ప్రేమ(Romantic సర్వసాధారణమైపోయింది. అమెరికాలో ఆచార వ్యవహార సంబంధమైన నియమాలు పూర్తి అంతరించకపోయినా, ఎక్కువ మంది కాల్పనిక ప్రేమను వెతుక్కొంటున్నారు. 'ముంద అనుభవం, ఆ తరువాత అదే పెళ్ళికి దారితీస్తుంది,' అనే పద్ధతిలో ప్రేమానుభవాన్ని ఆన్వేషిస్తున్నారు. ప్రేమలో వచ్చిన ఈ స్వేచ్ఛాభావన (వస్తువుచేసే) ''పని''(function కంటే వస్తువు (object) ప్రాముఖ్యతను పెంచింది.

ఈ కారణంతో అత్యంతంగా ముడివడి ఉన్న మరొక కారణం సమకాలీన సంస్కృతి లక్షణము. మన సంస్కృతి అంతా ''కొనుగోలు సంస్కృతి''(appetite for buying) ''పరస్పరలాభం కోసం మారకం'' అనే భావం మీద అధారపడి ఉంది. ఆధునిక మానవుని సుఖ సంతోషాలు దుకాణాల కిటికీల గుండా కనిపించే అందమైన వస్తువులను అవలోకించ డంలో కలిగే 'పులకింత'లో ఉన్నాయి; వాయిదా పద్ధతిమీదగాని, రొఖ్ఖం మొత్తం ఇచ్చిగాని కొనగలిగినదంతా కొనడంలో ఉన్నాయి. అతడు(లేదా ఆమె) ఇతర మానవులను అలా చూస్తారు. పురుషునికి ఆకర్షవంతమైన స్త్రీ, స్త్రీకి ఆకర్షవంతమైన పరుషుడు-వారి ఆరాటపడుతున్న బహుమతులు. ''ఆకర్షకం'' అంటే పర్సనాలిటీ(మూర్తిమత్వం) మార్కె

ట్టులో ఎక్కువమందికి నచ్చిన, ఎక్కువమంది మెచ్చిన ''అందమైన గుణసముదాయం'' (Nice packet of qualities). ఎటువంటి వ్యక్తి ఆకర్షిస్తాడు అనేది మానసికంగా, భౌతికంగా ఉన్న ఆకాలపు ఫ్యాషన్ల (లోకరీతి) మీద ఆధారపడి ఉంటుంది. బ్రాందీ సిగరెట్లు త్రాగుతూ, బలంగా ఉండి, కామవాంఛను రేకెత్తించగల పిల్ల, 1920-30 సంవత్సరాల మధ్యకాలంలో, బాగా ఆకర్షించేది. నేటి ఫ్యాషన్ సంసారపక్షంగా ఉండడాన్ని (domesticity), బిడియాన్ని (coyness) కోరుతున్నది. పందొమ్మిదవ శతాబ్ది చివర, ఈ శతాబ్ది ఆరంభంలో దౌర్జన్యప రుడు, ఆశాపరుడు అయిన మగవాడు బాగా ఆకర్షించేవాడు. ఆ మగవాడే, ఇవ్వాళ, ఆకర్షింపబడాలంటే సహనశీలిగా స్నేహశీలిగా ఉండాలి. ఏది ఎలాగున్నా, ''మారకాని''కి అందుబాటులో వున్న ''మానవ వినిమయవస్తువుల'' (Human commodities)-(మనిషిలో అమ్మదగిన గుణాలు)-ను బట్టి ప్రేమలో పడడం జరుగుతుంది. నేను ఒక వస్తువు కొనటానికి బయలుదేరాను. నా అంతర, బాహ్య సంపత్తి, శక్తులను దృష్టిలో ఉంచుకొన్నప్పుడు ఆ వస్తువు దానికున్న సాంఘిక విలువలనుబట్టి, కోరదగినదై ఉండాలి. అంతేగాక అది నాకు అవసరమై ఉండాలి. ఈ విధంగా ఇద్దరు వ్యక్తులు తమతమ వినిమయ విలువలను బట్టి అంగడిలో అతిమంచి సరుకు దొరకుతుందని తెలిసినప్పుడు (మారకం వేయడానికి కావలసిన మానవగుణాలు దొరకుతాయని తెలిసినప్పుడు)-ప్రేమలో పడతారు. ఆస్తి కొనుగోలు వ్యవహారంలో వలె, తరచు, ఈ బేరంలోను వెలికితీసుకురావడానికి వీలైన అవ్యక్తగుణాలు చెప్పుకోదగిన పాత్రను నిర్వహిస్తాయి. ఏ సంస్కృతి వ్యాపార ధర్మం మీద ఆధారపడి ఉంటుందో, భౌతిక విజయాన్ని పరమార్థంగా గ్రహిస్తుందో, ఆ సంస్కృతిలో, వినిమయ వస్తువులను, శ్రమను శాసించే మార్కెట్టు నియమాలే మానవ సంబంధాలనూ పాలిస్తాయి.

''ప్రేమను గురించి నేర్చుకొనవలసినది ఏమీ లేదు'' అనే నిర్ణయానికి రావడానికి మూడో కారణం: ప్రేమలో పడడమనే ప్రథమానుభవానికి, శాశ్వతంగా ప్రేమలో ''ఉండ''డానికి లేదా ప్రేమలో ''నిలబడడానికి'' మధ్య ఉన్న తికమకలోంచి జనించింది. ఒకరి నొకరు ఎరుగని ఇద్దరు కొత్తవాళ్ళు (మనమందరం అంతే) తమ మధ్య అడ్డుగోడను తొలగించి, దగ్గరై, ఏకమైనప్పుడు, ఆ ఏకమైన క్షణం జీవితంలోకెల్ల అత్యంత హర్షాతిరేకమైన, అత్యంత ఉత్తేజకరమైన అనుభవాన్నిస్తుంది. ప్రేమకు దూరులై, ఏకాంతంగా ఉండే వ్యక్తులకు ఈ అనుభవం మరీ ఒక మాయగా, విడ్డూరంగా కనిపిస్తుంది. లైంగిక ఆకర్షణ, ఉత్కర్ష (consummation) తోడైతే ఈ ఆకస్మిక ప్రణయాద్భుతం మరిన్నిసార్లు జరిగే అవకాశం ఉంది. ఏమైనా ఇటువంటి ప్రేమ, దాని స్వభావాన్ననుసరించి, ఎక్కువ కాలం నిలవదు. ఆ ఇద్దరు ఒకరికొకరు చేరువైన కొలది తొలి ప్రణయంలో ఉన్న మత్తు (కొత్తదనం) విడిపోతుంది. వారి మధ్య వైరుధ్యం, ఒకరిపై ఒకరు నిలుపుకొన్న ఆశలు అడియాశలు కావడం, పరస్పరం వెక్కసం-ఇవి తొలి ఉత్తేజం తాలూకు ఏదైనా మిగిలి ఉంటే దానిని కాస్త చంపివేస్తాయి. అయినా మొదట్లో వారికి, ఇవన్నీ ఉంటాయని తెలియదు. ఆ మోహ తీవ్రతను, ఒకరిపై ఒకరికి ఉన్న వెర్రి (crage)ని తమ ఘాటు ప్రేమకు నిదర్శనంగా భావిస్తారు. వాస్తవానికి అది వారి గత ఏకాంత జీవితాన్ని నిరూపిస్తుంది.

''ప్రేమించటం కంటె తేలికైనదేదీ లేదు''-అనే వైఖరికి విరుద్ధంగా ఎన్ని ఆధారాలు కనిపించినా, అదే భావం ప్రబలంగా ఉంది. అంతటి ఆశంస, ఆకాంక్షలతో ప్రారంభమై, అంతక్రమం తప్పక విఫలమయ్యే ప్రేమలాంటి మరొక కార్యంగాని, ఉద్యమంగాని లేదేమో.

ఇంకొక రంగంలో గనుక ఇలా జరిగితే వెంటనే వైఫల్యానికి కారణమేమిటని నిగ్గదీస్తారు; దానిని దిద్దుకోవటమెలాగని ఆలోచిస్తారు; లేదా ఆ యత్నానికి అంతటితో నీళ్ళొదులుతారు. ప్రేమ విషయంలో అలా నీళ్ళు వదలడం కుదరదు కనుక వైఫల్యాన్ని తప్పుకొనే మార్గాన్ని వెదకాలి. ఆ మార్గం వైఫల్య కారణాలను పరిశీలించడంలోను ప్రేమ అర్థాన్ని అధ్యయనం చేయడంలోను ఉంది.

మొదటగా చేయవలసిన పని ఒకటి ఉంది. జీవితం ఒక కళ; అలాగే ప్రేమగూడ కళేనని గుర్తించాలి. ప్రేమించడం ఎలాగో మనం నేర్చుకోవాలంటే, సంగీతం, చిత్రలేఖనం, వడ్రంగం, వైద్యం, ఇంజనీరింగు లాంటి కళలను ఎలా నేర్చుకొంటామో, అలాగే ప్రయత్నించాలి.

**ఒక కళను అభ్యసించడానికి ఆవశ్యకమైన దశలు ఏవి?**

ఒక కళను అభ్యసించడం రెండు దశలలో జరుగుతుంది. ఒకటి సిద్ధాంతాన్ని ఒంటబట్టించుకోవడం, రెండవది ఆచరణలో నైపుణ్యాన్ని సాధించడం. వైద్యకళను నేను నేర్చుకోవాలంటే ముందుగా మానవ శరీరానికి సంబంధించిన విషయాలు, అనగా అవయవాలు వాటి స్వరూపాలు, అవి నిర్వహించే పనులు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఈ సిద్ధాంతపరమైన జ్ఞానమున్నంత మాత్రాన వైద్యం చేయడానికి నేను తగను. ఎంతోకాలం ప్రాక్టీసు చేసిన మీదట-చివరకు నా సిద్ధాంతజ్ఞానం, ఆచరణ ఫలితాలు, నా అంతర్బుద్ధి (Intuition)కి తోడైనప్పుడు-నేను ఈ కళలో నిపుణుడనవుతాను. ఏ కళలో అయినా ప్రవీణుడు కావడానికి సిద్ధాంతం, ఆచరణలు రెండు మాత్రమే చాలవు. మూడవదిగూడ ఉంది: ఆ కళలో ప్రావీణ్యత సంపాదించడమొక్కటే అతనికి ''పరమావధి'' కావాలి. ఈ ప్రపంచంలో అతనికి అంతకంటె ముఖ్యమైనదేది ఉండరాదు. ఇదే సంగీతం, వడ్రంగం, చిత్రలేఖనం, వైద్యాలకే కాక ప్రేమకూ వర్తిస్తుంది. ప్రేమలో వైఫల్యం అంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, మన సంస్కృతిలో, జనం ఈ కళను నేర్చుకోకపోవడానికి కారణం ఇక్కడ ఉంది. మనిషిలో ప్రేమపిపాస గట్టిగా పాదుకొని ఉన్నప్పటికి అతడు ప్రేమకంటె మిగతా విషయాలను ఎక్కువగ చూస్తాడు: ప్రయోజనం, కీర్తి ప్రతిష్ఠ, ధనం, అధికారం- వీటిని సాధించడానికి అతని శక్తినంతా ధారపోస్తాడు. ప్రేమను కళగా అలవర్చుకోవడానికి ఆచరించటానికి, వోపిక, కాలము ఏమీ మిగలదు.

ధనం, పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టేవి మాత్రమే నేర్చుకోతగినవని, ఆత్మకు ''మాత్రమే'' లాభం చేకూర్చే ప్రేమను, ఆధునిక జీవితంలో ఏమాత్రం అర్థంలేని ప్రేమను, విలాస (luxury) వస్తువుగ ఎంచి, దానిమీద శక్తిని వెచ్చించే కాలం వృధా అనుకొంటున్నామేమో? ఎవరు ఏమనుకొంటున్నా ప్రేమ కళమీద నేను చేయబోయే చర్చను ఈ విధంగా విభజిస్తాను: మొదట ప్రేమ సిద్ధాంతాన్ని చర్చిస్తాను. ఇది ఈ పుస్తకంలో ఎక్కువ మేర ఆక్రమిస్తుంది. ఆ తరువాత ప్రేమాచరణను చెప్తాను. ఇతర రంగాలలో మాదిరే, ఇందులోను ఆచరణను గురించి స్వల్పంగానే చెప్పడం జరిగింది.

## ప్రేమ సిద్ధాంతము

### 1. మానవ సంసారానికి పరమార్థం ప్రేమ

ఏ ప్రేమ సిద్ధాంతమైనా మానవునితోను, అతని బ్రతుకుతోను ప్రారంభం కావలిసిందే. ప్రేమ, లేదా తత్తుల్యమైనది మనకు జంతువులలో కనిపిస్తుంది. కాని అక్కడ అనురాగం

సహజాత సంబంధమైనది. ఈ సహజాత యంత్రాంగం తాలూకు అవశేషాలు మాత్రమే మానవునిలో పనిచేస్తున్నాయి. మానవుని ఉనికికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలు న్నాయి: అతడు జంతుప్రపంచనుంచి, సహజాతాలను మలుచుకోవడం ద్వారా (from instructive adaption) పుట్టాడు. దానిని ఎప్పుడూ పూర్తిగా విడిచిపెట్టకపోయినా ప్రకృతిని అతడు అతిక్రమించాడు. ప్రకృతిలో అతడు ఒక భాగం. అయినా ఒకసారి ప్రకృతినుంచి తుంచివేయబడిన తరవాత తిరిగి దానిని అతడు చేరలేడు. స్వర్గం- ప్రకృతి ఒడిలో ఉన్నప్పటి మౌలికస్థితి- నుంచి ఒకసారి దూరంగా విసరివేయబడిన తరవాత తిరిగి దానిని ప్రవేశించా లంటే, దేవదూత మండుతున్న విచ్చుకత్తులతో దారికాస్తాడు. మనిషి ప్రస్తుత దశకు చేరకముందున్న 'లయ'ను తిరిగి పొందడానికి వీలులేకుండ పోగొట్టుకున్నాడు. ఈ పూర్వ లయకు మారుగా మానుషమైన కొత్త లయ (New harmony)ను వెతుక్కొంటూ, వివేచన(reason)పెంపొందించుకొంటూ, మానవుడు ముందుకు మాత్రమే సాగిపోగలడు.

మానవుడు జన్మమెత్తినప్పుడే, మానవజాతి, వ్యక్తికూడ, సహజాత నిశ్చితస్థితినుండి అనిశ్చిత, బహిరంగస్థితికి విసరివేయబడ్డాడు. మనం నమ్మకంగా చెప్పగలిగిందల్లా గతాన్ని మాత్రమే. భవిష్యత్తుకు సంబంధించి నమ్మకంగా చెప్పగలిగింది ఒక్క మరణాన్ని గురించి మాత్రమే. మానవునికి వివేచన ఉంది; తనను తానెరిగిన జీవి అతడు. అతడు తన్నుతానెరుగు, తోటివానినెరుగు, తన గతాన్ని ఎరుగు, తన భావి అవకాశాలను ఎరుగు. తను వేరే వస్తువు, తన జీవితం క్షణభంగురం, తన సంకల్పం లేకుండానే ఈ భూమిమీద పడడం తన ఇచ్ఛకు విరుద్ధంగా మరణించడం, తనను ప్రేమించేవారికంటే తనే ముందు చనిపోవడం, లేదా వారు తనకంటే ముందుగా పోవడం, తను వేరు, సామాజిక ప్రాకృతిక శక్తులముందు తను అల్పుడు- వీటిని గుర్తెరగడం అతని అనైక్యవిఘటిత స్థితిని భరింపరాని కారాగారం చేసింది. ఈ కారాగారం నుంచి ఏదో విధంగా బయటపడి, ఇతర మానవులతో, బాహ్య ప్రపంచంతో సంలీనం కాలేకపోయినట్లయితే అతడు పిచ్చివాడైపోతాడు.

ఒంటరితనం పృథక్కృత్వం (separateness)వ్యాకులత (Anxiety)కు దారితీస్తుంది. ఇది అన్నిరకాల వ్యాకులతలకు మూలం. వేరుగా ఉండడమంటే మానుషశక్తులను నిరుపయోగపర చడం. ఆ కారణాన వేరుగా ఉండడమంటే నిస్సహాయుడుగా మనడం, వస్తువులను, ప్రపంచాన్ని క్రియాత్మకంగా (active) చేరలేకపోవడం. అంటే ప్రతిచర్య జరిపే సామర్థ్యంలేని నాపై ప్రపంచం దాడి సాగిస్తుంది. ఈ విధంగా ''వేరుతనం'' తీవ్ర వ్యాకులతకు మూలమవు తుంది. అంతేకాదు, అది అపరాద భావనకు, అవమానానికి గురిచేస్తుంది. పృథక్కృత్వంలో ఉన్న ఈ అపరాధ, అవమాన అనుభవం ఆడమ్ ఈవ్‌ల బైబిల్ కథను గుర్తుకుతెస్తుంది. ఆడమ్ ఈవ్‌లు ''మంచి, చెడుల జ్ఞాన వృక్షాన్ని'' (tree of knowledge of good and evil) తిని అవిధేయులైన తరవాత (ఎదురు తిరగడానికి స్వేచ్ఛ లేకపోతే మంచి చెడులు ఉండవు) ప్రకృతి ఒడిలో ఉన్నప్పటి మౌలిక జంతు సదృశ లయ (animal harmony) నుంచి ముక్తిపొంది మానవులైన తరవాత, అంటే వారిలో మానవత్వం అంకురించిన తరవాత- ''తాము నగ్నంగా ఉన్నామని, సిగ్గు వేస్తోందని''- గ్రహించారు. పందొమ్మిదవ శతాబ్దికి చెందిన ఈ వినయ విధేయతలు నాటి పాత పురాణంలో ఉన్నాయని మనం అనుకోవాలా? ఈ కథ మనకు చెప్పదలచుకొన్నది వారిమర్మావయవాలు కనిపిస్తున్నాయనే కావ్యాకులతను తెలియజేయడమేనా? ఇది కాదనడానికి వీలులేదు. విక్టోరియా యుగవైఖరితో ఈ కథను

అర్థంచేసుకుంటే అసలు విషయం మరుగున పడుతుంది. స్త్రీ, పురుషులు తమను తాము, ఒకరి నొకరు గుర్తించిన తరవాత, లింగభేదాన్ని బట్టి, తమ పృధక్కృత్వాన్ని, భిన్నత్వాన్ని గ్రహిస్తారు. తమ పృధక్కృత్వాన్ని గ్రహించగానే ఒకరికొకరు కొత్తవారైపోతారు. ఎందువల్ల నంటే ఇంకా అప్పటికి వారు ప్రేమించడం నేర్చుకోలేదు. (ఈవ్‌ను సమర్థించకుండ, ఆమెను నిందించి, ఆడమ్ తనను రక్షించుకోవడంలో ఇది మరీ స్పష్టమవుతుంది.) ప్రేమ ద్వారా పునస్సంధానం కాకుండా మానవ వియోగాన్ని (Human separation) గుర్తెరగడం అవమాన హేతువు. అదే సమయంలో అపరాధభావనకు, వ్యాకులతకు కారణమవుతుంది. అటువంటి అపరాధభావనకు, వ్యాకులతకు కారణమవుతున్నది. అటువంటి సందర్భంలో మానవుని ముఖ్యావసరం తన వియోగాన్ని అధిగమించడము, ఏకాంతవాస కారాగారాన్ని వదిలిపె ట్టడం. వీటిని సాధించడంలో అతడు దెబ్బతింటే పూర్తిగా పిచ్చివాడవుతాడు. ఎందువల్ల నంటే వియోగ భయం నుంచి తప్పించుకోవడానికి ఉన్న ఒకేఒక మార్గం బాహ్యప్రపంచం నుంచి పారిపోవడం (ఉపసంహరించుకోవడం), దీనితో వియోగానుభూతి అంతరిస్తుంది. ఎందుకంటే ఎప్పుడైతే బాహ్యప్రపంచం నుంచి ఉపసంహరించుకొన్నాడో (వేరయ్యాడో) అప్పుడే బాహ్యప్రపంచం అంతర్థానం అవుతుంది. (ఇక మిగిలింది అంతర్ ప్రపంచం మాత్రమే. పిచ్చివానికి అంతర్ ప్రపంచం తప్ప బాహ్యప్రపంచం స్పృహ ఉండదు).

అన్ని యుగాలలోను, అన్ని సంస్కృతులలోను, మానవుడు ఎదుర్కొంటున్న సమస్య ఇదే: పృథక్కృత్వాన్ని (Separateness) అధిగమించడం ఎలా, సమాగమాన్ని (Union) సాధించడమెలా. వైయక్తిక జీవితాన్ని దాటి నిష్కృతి (atonement)ని పొందడమెలా? కొండ గుహలలో నివసించే వానికైన, పశువుల కాచే సంచారజాతి వానికైన, ఈజిప్టు రైతుకైన, ఫినిషియా వ్యాపారికైన, రోమన్ సైనికునికైన, మధ్య యుగ యతికైన, జపాన్ సైనికాధికారికైన, ఈనాటి గుమాస్తాకైన, పారిశ్రామికునికైన, ఎవరికైన అదే ప్రశ్న. అందరికీ ప్రశ్న ఒక్కటే. ఎందుకంటే అది ఒకే అవసరం నుంచి పుట్టింది. మానవుని పరిస్థితులు, స్థితిగతులు అవే, అయితే సమాధానం మారుతుంది. జంతుపూజ, నరబలి, సైనిక విజయం, విలాసాలలో మునిగి తేలడం, యతుల పరిత్యాగం, అభినివేశం, కళాత్మకసృష్టి దైవప్రేమ, మానవప్రేమ- వీటి ద్వారా ఆ ప్రశ్నకు సమాధానం పొందవచ్చు. చాల సమాధానాలు ఉన్నప్పటికి- వీటి రికార్డు మానవ చరిత్ర-ఇవి లెక్క లేనన్ని మాత్రం కావు. అంతే కాదు, అనేక సంస్కృతులలో మానవుడు ఇచ్చిన, ఇవ్వగలిగిన సమాధానాలు, పై పైవిషయాల(Peripheral)కు సంబంధిం చిన చిన్న చిన్న భేదాలను వదలివేసి అసలు విషయానికి సంబంధించిన వాటిని లెక్కిస్తే, అవేమి లెక్కకుమించి లేవు. మత, దర్శనాల చరిత్రే ఈ సమాధానాల చరిత్ర, ఈ సమాధానాల వైవిధ్య చరిత్ర, వీటి పరిమిత సంఖ్యను చెప్పే చరిత్ర.

కొంతవరకు సమాధానాలు వ్యక్తి వికసించిన స్థాయిని బట్టి ఉంటాయి. శిశువులో 'అహం' ఏర్పడుతుంది. కాని దాని వికాసం అల్పము; ఇంక తను తన తల్లి 'ఒకటే' అనుకొంటాడు; తల్లి దగ్గర ఉన్నంతసేపు వియోగబాధ అతనిని తాకదు. ఆమె స్తన, చర్మాల వెచ్చదనం ఒంటరితనాన్ని దూరం చేస్తుంది. శిశువు ఎదిగే కొలది, అతని ఒంటరితనాన్ని దూరం చేయడానికి, తల్లి భౌతిక సాహచర్యం ఏ మాత్రం సరిపోదు; అందుకని అతడు ఇతర మార్గాలను వెతుక్కొంటాడు. ఈ వెతుక్కోవడం అనివార్యమయ్యేటంతగా అతని వ్యక్తిత్వం, పృథక్కృత్వం పెరుగుతాయి. ఇదే విధంగా, మానవ జాతి శైశవస్థితిలో 'తనూ ప్రకృతి ఒకటే'

అని భావిస్తుంది. భూమి, జంతువులు, వృక్షాలు ఇంక అతని ప్రపంచమే. అతనికి జంతువునకు తేడా లేదు. ఈ విషయం జంతుచర్మాలను ధరించడంలో, జంతువులను గౌరవించడంలో, వాటిని పూజించడంలో వ్యక్తమవుతుంది. ఈ ప్రాథమిక బంధాలను జాతి అతిక్రమించిన కొలది, ప్రాకృతిక ప్రపంచానికి అది దూరమైన కొలది, ఒంటరి తనాన్ని ఎదుర్కొనే సమస్య తీవ్రతరమవుతూ వచ్చింది. (తల్లి ఒడికి దూరమైన బిడ్డ ప్రకృతి ఒడికి దూరమైన జాతి-ఇద్దరికీ ఒంటరితనం ఎదురవుతుంది).

ఒంటరితనం నుంచి బయట పడే మార్గం రకరకాల పారవశ్యంలో త్రాగి తందనాలాడటం, రాత్రి వేడుకలు, జాతర్లలో మనిషిని ఆవేశించే శివం,పూనకం వగైరాలలో కనిపిస్తుంది. ఇది స్వయంగా తెచ్చుకొన్న తన్మయావస్థకావచ్చు; లేదా మాదక ద్రవ్యాలను పుచ్చుకోవటంతో గలిగిన పారవశ్యం కావచ్చు. ప్రాచీన జాతులు అనుసరించే అనేక కర్మకాండలలో ఈ రకమైన పరిష్కారం స్పష్టంగా కనిపిస్తుంది. మనస్సు తేలిపోయిన పారవశ్యస్థితిలో బాహ్యప్రపంచం మాయమవుతుంది. దానితో పాటు ఒంటరితనం అదృశ్యమవుతుంది. ఈ ఉన్మత్త తాండ వంలో (జాతరలో) అందరు భాగస్వాములే కనుక, సమాజమూ తనూ ఒకటేననే భావన అతని అనుభవంలోకి వస్తుంది. ఇటువంటి అనుభవం ఈ పరిష్కారాన్ని మరింత సార్థకం చేస్తుంది. పారవశ్యపరిష్కారా (Orgiastic solution)నికి అత్యంత సన్నిహితమైంది, దానితో కలిసి కొన్ని మందుల ద్వారా పోయేది మరొక పరిష్కారం లైంగికానుభవము(sexual experience) పొందే పారవశ్య స్థితికి లేదా సమాధిస్థితికి సమానమైనదానిని లైంగిక విస్పృష్టి (sexual oxgasm = భావప్రాప్తి) ద్వారా పొందవచ్చు. కొన్ని సమాజాలలో లైంగిక వేడుకలు ఆచార వ్యవహారాలలో భాగమైపోయాయి. జాతర్ల పారవశ్యానుభవం నుంచి బయట పడగానే మనిషిని మళ్ళీ ఒంటరితనం వేధిస్తుంది. ఈ బాధ క్రమంగా వ్యాకులతకు దారితీస్తుంది. అప్పుడు మళ్ళీ జాతర చేసుకొని, పారవశ్యాన్ని పొందడం ద్వారా అది తగ్గుతుంది.

జాతర్లు సమాజంలో అందరికీ సమానమైనప్పుడు, వ్యాకులతగాని, అపరాధ భావనగాని కలుగవు. ఈ పద్ధతి మంచిది, సరైనదికూడ. ఎందువల్లనంటే దీనిలో అందరూ భాగస్వా ములే. పైగా దీనిని పురోహితులు, వైద్యులు ఆమోదించారు. వారు కోరిందీ ఇదే. ఈసామూహి కాచారం లేని సంస్కృతిలో ఎవరైనా ఇటువంటి పరిష్కారాన్ని కోరితే అది వేరు సంగతి. జాతర్ల ఆచారం లేని సంస్కృతిలో మద్యం, మాదకద్రవ్యాలను మాత్రమే వ్యక్తి ఎన్నుకొం టాడు. సమాజం ఆమోదించిన పరిష్కారంలోవలె కాక, ఇందులో వ్యక్తులు అపరాధ భావనతో పశ్చాత్తాపంతో కుంగిపోతారు. వేరుతనం నుంచి బయట పడడానికి మద్యం, మాదక ద్రవ్యాలను సేవిస్తే, వాటి మత్తు విడిపోగానే వియోగం ఎక్కువ అవుతుంది. దీనినుంచి తప్పించుకోవడానికి మళ్ళీమళ్ళీ ఆ పదార్థాలను సేవించాలి. దీనికి కొంచెం భిన్నమైన పరిష్కారం లైంగిక పారవశ్యత(sexual orgiastic). కొంతవరకు, ఇది ఒంటరితనాన్ని బాపుకోవడానికి సహజమైన మార్గమే. ఇది ఒంటరి తనానికి పాక్షిక సమాధానము. ఇతర మార్గాలలో ఒంటరితనాన్ని అధిగమించలేని వ్యక్తులకు మాదకద్రవ్యాలు చేసేపనినే లైంగికవేడు కలు చేస్తాయి. ఒంటరితనంతో కలిగిన వ్యాకులతను తప్పించుకోవడానికి చేసే సాహసమది. చివరకు దీనివల్ల గూడ ఒంటరితనం పెరుగుతుందేగాని తరగదు. ఎందుకంటే, క్షణకాలం తప్ప, ప్రేమలేని కామక్రీడ, ఇద్దరు మనుష్యుల మధ్య అంతరాన్ని పూడ్చలేదు.

అన్ని రకాల పారవశ్య సంలీనా (orgiastic union) నికి మూడు లక్షణాలున్నాయి;

ఆ కలయికలో తీవ్రత దౌర్జన్యాలు ఉంటాయి; మనస్సు, శరీరం - మొత్తం మూర్తిమత్వానికి అది సంభవిస్తుంది; అదిక్షణ భంగురము, నిర్ణీతకాలంలో జరుగుతుంది. మానవుడు నాడు నేడు అనుసరిస్తున్న సంలీనానికి (union) ఈ లక్షణాలు వర్తించవు. ఎందుకంటె ఇక్కడ సంలీనం సమూహానికి ఆచార వ్యవహారాలకు విశ్వాసాలకు అనుగుణంగా ఉంటుంది. ఇందులో గూడ మళ్ళీ చెప్పుకోదగినంత అభివృద్ధి జరిగింది.

ప్రాచీన సమాజాలలో తండాలు చాలా చిన్నవిగా వుండేవి. ఒకే రక్తాన్ని నేలను పంచుకు పుట్టినవారే ఒక తండాలో వుంటారు. సంస్కృతి పెరిగే కొలది తెగ పెరుగుతుంది. అది పెరిగి, ఒక నగరానికి చెందిన పౌర సమూహం అవుతుంది. పెద్ద రాజ్యానికి జనాభా అవుతుంది. చర్చి సభ్యులవుతారు. నిరుపేద అయిన రోమన్ గూడ గర్వపడతాడు. ఎందుకంటే తనూ రోమన్ పౌరుడనని చెప్పుకోవచ్చు. రోము, రోమన్ సామ్రాజ్యం అతని కుటుంబం, అతని గృహం, అతని ప్రపంచం. సమకాలీన పాశ్చాత్య సమాజంలో గూడ ఒంటరితనాన్ని అధిగమించడానికి ఎక్కువమంది అనుసరించే మార్గం సమాజంలో సంలీనం కావడము. ఆ సంలీనంతో కొంతవరకు అతని వ్యక్తిత్వం పోతుంది. ఇక్కడ ముఖ్యమైనది. ''సమూహానికి చెందడము'' నేను అందరిలాగ ఉండి, అందరిలాగ ఆలోచించి, భిన్నాభిప్రాయాలు లేకుండా, సామూహిక విధానాలకు, వేష భాషలకు, భావాలకు ఆచార వ్యవహారాలకు అనుగుణంగా వుంటే, నాకేమి భయం లేదు. ఒంటరితనం నన్ను ఏమి చేయలేదు. నియంతృత్వ దేశాలు వ్యక్తిని బెదరించి, భయపెట్టి సమాజానికి అనుగుణంగా నడిచేట్టు చేస్తాయి. ఈ పనినే ప్రజాస్వామ్య దేశాలు సూచన (Suggestion), ప్రచారం (Propoganda) ద్వారా సాధిస్తాయి. ఈ రెండు విధానాల మధ్య ఒక పెద్ద తేడా వుంది. ప్రజాస్వామిక దేశాలలో భిన్నత్వానికి తావుంది. అసలు భిన్నత్వం లేదనడానికి వీలులేదు. నిరంకుశ విధానాలలో అసాధారణమైన ఏ కొద్దిమంది వీరులో, నమ్మినదాని కోసం ప్రాణాలను అర్పించే ఏ కొద్ది మందో ఎదురు తిరుగుతారు. ఈ తేడాలున్నప్పటికి ప్రజాస్వామిక సమాజాలు ఎక్కువ మేరకు అనువృత్తిని (Conformity) ప్రదర్శిస్తాయి, అనువృత్తికి కారణం సంలీనం కోసం మనిషి పడే తపనలో ఉండి వుండాలి. మరొక మార్గం లేనప్పుడు మనిషి సమాజంలో ఏకమవుతాడు. ''వేరుచేయ బడరాదు'' (Not to be Separated) అనే ''అవసరా''న్ని లోతుగ అర్థం చేసుకుంటే, ఇతరులకు భిన్నంగా ఉన్నప్పుడు, సమాజానికి నాలుగడుగులు దూరంగా వున్నప్పుడు కలిగే భయం ఎటువంటిదో అర్థమవుతుంది. కొన్నిసార్లు ఇతరులకు భిన్నంగా చిత్రిస్తారు. కాని వాస్తవంలో, ప్రజలు అనుకొన్న దానికంటె ఎక్కువమేరకు సమాజానికి అనుగుణంగా వుంటారు. ఇది కనీసం మనకు ప్రజాస్వామిక దేశాలలో కనిపిస్తుంది.

సమాజానుగుణంగా ఉండవలసిన అవసరం ఉన్నదని చాల మందికి తెలియదు. తాము తమ భావాలకు ప్రవృత్తులకు అనుగుణంగా నడుస్తున్నామని, తాము వ్యక్తిత్వవాదుల మని, తమ నిర్ణయాలు తమ స్వంతాలని, తమ అభిప్రాయాలు అధికుల అభిప్రాయాలతో ఏకీభవించ డమనేది యాదృచ్ఛికమని వారు అనుకొంటారు. నిజంగా వారు భ్రాంతిలో ఉన్నామన్న సంగతి గుర్తించరు. నలుగురి ఆమోదం ''తమ'' భావాల నిర్దుష్టతకు తార్కాణమను కొంటారు.

(సశేషం)

Printed, Published and Edited by ALAPATI RAVINDRANATH at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20. Ph. 612436, 612337.

**Editorial NEST**

Plot No. 337 A, Road No. 10, Jubilee Hills, Hyderabad-500 034. Ph. 247717



Secularism is not yet dea
The Indian art of losing business
Darkness at noon at
shelter in an inn near
the humiliation of being
homes is a night
By Madhavi Irani
WHILE the Shiv Sena mouthpiece, the daily Saamna, fuelled the riots, surpassing its record in provocative writing, some other Marathi papers like Maharashtra Times and Mahanagar
But it suddenly changed its line after what it called a marathon eight-hour interview granted to it by the defence minister. While condemning Naik for his failure to give shoot-at-sight orders, it recalled with admiration Morarji Desai's ruthlessness as chief minister during the Samyukta Maharashtra struggle in the mid-fifties when the police killed 105 Marathi-speaking people in firing. It was an act which earned Morarji Desai the title nararakshas.
lately gained enormous clo
record sales of five lakh
through sensational report
is brought out almost s
handedly by Nilkanth Khad.
its editor. Until recently, it
gunning for Pawar and his
porters when Naik tried to b
the nexus between politicians
criminals.
mission to oust chief minister Sudhakarrao Naik, through daily front-page editorials. It was close-
Recently, representatives of a European computer firm
India with high hopes of sub-contracting software develo

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 0[illegible]

Postal Regd. No.H/SD/ 191



పుట్టబోయేది ఆడ శిశువని గర్భస్రావమునకు పాల్పడే
దుస్థితిని చిత్రించిన స్టీవ్ బోర్జియా.